

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 25 జనవరి 2026 | 16 పేజీలు




## ఇసుక తోడేళ్లు!

**అక్రమ ఇసుక రవాణాకు.. అధికారులే.. సూత్రధారులు.. పాత్రదారులు.. నెలవారి మాముళ్లు లక్షల్లో..**

**జమ్మికుంట, వీణ వంక మండలాల పరిధిలో నిత్యం 25టిప్పర్లు, 500ట్రాక్టర్లు.. యదేచ్ఛగా అక్రమ రవాణా..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూగర్బ మైనింగ్ శాఖ.. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖలను నమ్ముకుని అక్రమంగా మానేరు పరివాహాక ప్రాంతాల నుండి తరలించుకుపోయే ఇసుక మాఫియాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పరంగా ఇసుక రీచ్ పాయింట్‌లను చట్టపరంగా ఏర్పాటు చేసినప్పటికి కొంతమంది పోలీస్ అధికారుల కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగుతున్న సంఘటనలు కరీంనగర్ జిల్లా జమ్మికుంట, వీణవంక పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇసుకాసురులు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొంతమంది ఇసుక స్మగర్లు పోలీస్ అధికారుల చొరవ వల్లనే ఇసుక టిప్పర్‌లు, ఇసుక ట్రాక్టర్లు జమ్మికుంట, వీణవంక మండలాలు దాటి, హుజురాబాద్ మండలం దాటి పక్కజిల్లాలకు అర్ధరాత్రి ఒంటి గంట నుండి తెల్లవారు 6గంటల వరకు టిప్పర్లు, ట్రాక్టర్ల మోత రణగోణ శబ్దాలు ఆయా గ్రామాల మీదుగా పోతుంటే ప్రజలకు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారంటే అతిశయోక్తి కాదు. జమ్మికుంట, వీణవంక మండలాలలోని వావిలాల, గంద్రపల్లి, విలాసాగర్, కొండపాక, కలుపల్లి ప్రాంతాల నుండి మానేరు నుండి ఇసుక తోడడానికి 10-15 జెసిబిలు జమ్మికుంట మండలంలో 25టిప్పర్లు, 300ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తుండగా వీణవంక మండలంలో 5టిప్పర్లు, 200లకు పైగా ట్రాక్టర్లు అక్రమ ఇసుక హన్మకొండ, హైద్రాబాద్ ప్రాంతాలకు రవాణ చేస్తున్నాయి.

2లో





## కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా..!

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది
- క్రింది స్థాయి నుంచి వచ్చా.. కార్యకర్తల కష్టం తెలుసు
- జగిత్యాల పరిణామాలను అధిష్టానవర్గం పరిశీలిస్తుంది
- ఓటమిపాలైన తనకు మద్దతుగా జీవన్ రెడ్డి నిలిచారు
- జీవన్ రెడ్డి సూచించిన హామీలను అమలు చేస్తా : మంత్రి అడ్లూరి

2లో

రాయికల్ ప్రభాతవార్త: కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు.



ప్రభాతవార్త కోనారావుపేట : పంటల సాగులో భాగంగా అన్నదాతలను ఆర్థికంగా ఆదుకోవాలన్న ఉద్దే. శంతో తీసుకువచ్చిన రైతుభరోసా పథకం అమలుపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కనిపిస్తోంది. యాసంగి సీజన్ కు సంబంధించిన రైతుభరోసా సొమ్మును ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నేటికీ జమ చేయలేదు. పంటల సాగు ప్రారంభసమయానికే పెట్టుబడి సాయం కింద డబ్బులను ప్రభుత్వం జమ చేయాల్సి ఉంటుంది. ఈ డబ్బులతో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల వంటి వాటికి వెచ్చించుకునే అవకాశం ఉంటుంది. కానీ, సాగు పనులు చివరి దశకు చేరినా ప్రభుత్వం మాత్రం ఊసెత్తడం లేదు.

2లో

## భరోసాకు మంగళమేనా?

## రైతులపై ఏదీ క'రుణ'?

**ఇంకా విడుదల కాని రైతు భరోసా డబ్బులు.. సాగు సీజన్ పూర్తవుతున్నా ఊసెత్తని ప్రభుత్వం.. పెట్టుబడి సాయం కోసం అన్నదాతల ఎదురుచూపులు**



2లో

## తుపాకీ వీడి.. జనజీవన స్రవంతిలోకి

**రామగుండం పోలీసు కమిషనర్ ముందు 8 మంది మావోల లొంగుబాటు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది మావోయిస్టులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులున్నారు. వీరు ప్రధానంగా ఛత్తీస్గఢ్ రాష్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాము డా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని లొంగిపోయినట్లు ప్రకటించారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా....!


మొదటిపేజీ తరువాయి

మహాలక్ష్మీ పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు. చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు. పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు. రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు. జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు మొదటి సంతకం చేసానన్నారు. కార్యకర్తల శ్రమ ఫలితంతోనే ప్రభుత్వం ఏర్పడింది.

## యూనివర్సల్ అభివృద్ధి ..వ్యక్తిగత అభివృద్ధి కాదు ...

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని



నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు. అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్ ,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి ఐదు కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతం లో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100 అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏసిడి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాయకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నంద య్య, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ మ్యా కల అనురాధ, మహిళ అధ్యక్షురాలు మమత,గుర్రం మహేందర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మాలవత్ ప్రసాద్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, పట్టణ అధ్యక్షులు నాగరాజు, నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్, షాకీర్, మున్ను, రాకేష్, కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుపాకీ వీడి.. జనజీవన స్రవంతిలోకి

మొదటిపేజీ తరువాయి

లొంగిపోయిన మావోయిస్టులలో వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామానికి చెందిన ధర్మాజీ శ్రీకాంత్ (మావోయిస్టు కొరియర్), పొడియం కాములు (మిలీషియా కమాండర్), ముడియం జోగ (సాంస్కృతిక ప్రచార కార్యకర్త), కుంజం లక్కె (పార్టీ మెంబర్), మోదం భీమ (మిలీషియా సభ్యుడు), కుంజం ఉంగా (జిఎడి కమాండర్), ముడికం సుక్రం (మిలీషియా సభ్యుడు), ముడియం మంగు (మిలీషియా సభ్యుడు) ఉన్నారు. కాగా, ఇందులో శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణకి చెందినవాడు. మిగిలిన వాళ్ళందరూ ఛతీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధి గంపుర్ గ్రామం చెందినవారు.

### పోరు వద్దు ఊరు ముద్దు... ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి...

జనజీవన స్రవంతిలో కలవండి రామగుండం సీపీ అంబర్ కిషోర్

"పోరు వద్దు ఊరు ముద్దు అని, ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి... జనజీవన స్రవంతిలో కలవండని మావోయిస్టులకు సీపీ అంబర్ కిషోర్ కోరారు. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివద్ధికి తోడ్పడాలన్నారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వారు స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్ని విధాల తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. లొంగిపోయిన సభ్యులకు జీవనోపాధి పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని ప్రతిఫలాలను అందజేయడానికి రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ ఎల్లప్పుడూ కషి చేస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో యువత చైతన్యవంతంగా వ్యవహరిస్తున్నదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వారు దూరంగా ఉంటున్నారని, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందని, చదువుతున్న వారు ఎవరు మావోయిస్టు పార్టీలోకి వెళ్ళడం లేదని అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు డా వారి గ్రామాలకు తిరిగి రావాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్‌లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తోడేళ్లు..!

మొదటిపేజీ తరువాయి

ఈ తతంగం అంత రెండు పోలీస్ స్టేషన్‌ల పరిదిలోని సంబంధిత పోలీస్ అధికారులకు ఆ స్టేషన్‌ల పరిధిలో పనిచేస్తున్న బ్లూకోట్ సిబ్బందికి తప్ప.. ఇంక ఎవరికి కూడా సంబంధం లేదని ఇసుక అక్రమ రవాణా చేసి చేసి అధికారుల చేతిలో మోసపోయిన ఇసుక స్మగర్లు ప్రభాతవార్తకు తెలిపారు. వావిలాల ఆర్టీసీ పాత బస్టాండ్ నుండి గంగ్రపల్లి, విలాసాగర్ నుండి కలుపల్లి, కొండపాక ప్రాంతాల నుండి ఇసుక ట్రాక్టర్లు జెసిబిల సహకారంతో పొద్దంత వాగు నుండి బయటకు తీసుకువచ్చి, రాత్రి వేళ టిప్పర్లు, ట్రాక్టర్లు నింపడంతో, టిప్పర్లు, ట్రాక్టర్‌లు బయటి ప్రాంతాలకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఒక టిప్పర్‌లో 25టన్నుల నుండి ముప్పై టన్నుల వరకు రవాణా చేస్తుండగా, ఒక ట్రాక్టర్‌లో 4టన్నుల ఇసుక రవాణ చేస్తుంది. ఒక ట్రాక్టర్‌కు అధికారులకు ఇచ్చే నెలవారి మాములు పదివేల రూపాయలు, ఒక టిప్పర్‌కు 50వేల నుండి లక్ష రూపాయల వరకు అధికారులకు ముట్టచెప్పుతున్నట్లు ప్రభాతవార్త పరిశీలనలో వెల్లడైంది. ఎవరైన టిప్పర్, ట్రాక్టర్ యజమానులు ఇవ్వవల్సిన నెలవారి మాములు ఇవ్వని పక్షంలో బ్లూకోట్ సిబ్బంది సహకారంతో వారిని వేటాడి, వెంటాడి పట్టుకుని నాలుగంతలు చట్టపరంగా ఫైన్ వేయడమే కాకుండా పదివేల నుండి 40వేల వరకు ఒకరిద్దరు అధికారులు వారి ప్రైవేట్ ఫోన్‌లకు ఫోన్‌పే చేయించుకున్న సంఘటనలు జమ్మికుంట మండలంలో కొకొల్లలు. ఇదంతా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి నెలరోజుల క్రితమే పోవడంతో జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల అదేశాలతో హుజురాబాద్ ఎసిపి ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని పలు అక్రమ ఇసుక కుప్పలను సీజ్ చేసారు. జమ్మికుంట ప్రాంతం లో ఇంత తతంగం జరుగుతున్న ఇక్కడ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులు 15రోజులుగా అక్రమ ఇసుక రవాణాకు బ్రేకులు వేసారు.

### ముందు ఇద్దరు పైలేట్స్.. వెనుక ఇద్దరు పైలేట్స్..

జమ్మికుంట, వీణవంక మండలాల నుండి అక్రమంగా తరలిపోయే ఇసుక అంత ఆషామాషీగా ట్రాక్టర్లు బయటకు రావు. బ్లూకోట్ సిబ్బంది కనుసన్నల్లో పై అధికారుల అధేశాలతో దినం తప్పి దినం రూట్ మార్పు చేసుకుంటూ వారు చెప్పిన రూట్‌లోనే రాత్రి ఒంటి గంట నుండి తెల్లరి 5గంటల వరకు అక్రమ రవాణ కొనసాగుతుంది. జమ్మికుంట-ఇందిరానగర్ చెల్పూర్‌మీదుగా ముందు సైకిల్ మోటర్‌లపై నలుగురు వ్యక్తులు ఫ్రంట్ పైలేట్స్‌గా వెళ్తుంటే వెనుకాల మరో రెండు మోటర్ సైకిళ్లపై బ్యాక్ పైలేట్స్ వస్తుంటారు. వాళ్లను పట్టుకునే నాధుడే ఈ రెండు పోలీస్ స్టేషన్‌ల పరిధిలోలేడు అంటే అతిశయోక్తికాదు. ఈ అక్రమ ఇసుక రవాణ అధికారులకు తెలిసే జరుగుతుం దని జగమెరిగిన సత్యం. డిసెంబర్ నెల వరకు కూడా ఇంచుమించు నెలవారి మాములు 10లక్షల మొదలుకుని 15లక్షల వరకు రెండు మండలాల పరిధిలో ముట్టచెప్పరు అంటే ఈ ప్రాంతం నుండి ఇసుక అక్రమ రవాణ ఏ మేరకు జరుగుతుందో.. జిల్లా మైనింగ్ శాఖ అధికారులకు తెలిసిన, తెలియనట్లుగా..? చూసిన చూడనట్లుగా వారు వ్యవహరిస్తుండగా ఈ మండలాల పరిధిలోని రెవెన్యూ శాఖ అధికారులు అన్ని తెలిసి కూడా మనకేందుకులే.. పోలీసులు పట్టుకుని రెవెన్యూకు అప్పగిస్తే... పట్టుబడిన ఇసుక అక్కడ అన్‌లోడ్ చేసుకుని ట్రాక్టర్లకు, టిప్పర్లకు ఫైన్ వేసి పంపించడమే వారి ఉద్యోగధర్మంగా భావిస్తున్నారు. ఇసుక డంప్‌కుప్పలు పేరుకుపోయినప్పుడు మేము ఎమైన తక్కువన అందినకాడికి రాయి అన్నట్లుగా ఇసుక స్మగర్లతో కుమ్మక్కై నాలుగు లక్షల విలువ చేసే ఇసుక కుప్పలను లక్ష రూపాయలకే కట్టబెట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణ తీరు ఇది.

### ఇందిరమ్మ ఇండ్ల పేరున.. ఇసుక అక్రమ రవాణ..

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారునికి అవసరానికి సరిపడ ఆరు ట్రిప్పుల నుండి, పది ట్రిప్పుల వరకు సంబందిత గ్రామ పంచాయితీ సెక్రటరీకి ప్రభుత్వం ఎంపిడివోల ద్వారా, పట్టణంలో మున్సిపాలిటీల ద్వారా కూపన్ బుక్‌లను పంపిణీ చేసింది. దీనితో సెక్రటరీలు అవసరమైన మేరకు కూపన్‌లు ఇస్తున్నారు. దీనితో ఇండ్లు నిర్మిం చుకునే లబ్దిదారులకు బ్లాక్‌లో ఇసుక కొనుగోలు చేసే అవకాశం లేకుండా పోయిం ది. లోకల్‌గా కొంత మేర అక్రమ ఇసుక స్మగర్లకు ఇసుక డిమాండ్ మార్కెట్‌లో తగ్గిపోయింది. దీన్ని అదునుగా తీసుకున్న ఇసుక స్మగ్లర్లు జమ్మికుంట, వీణవంక మండలాల పరిదిలో దూర ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణ చేసే సదుపాయం మరింత సుగనమైంది. జమ్మికుంట, వీణవంక మండాలలపై జిల్లా పోలీస్ బాస్ నజర్ వేయడంతో వారం రోజులుగా ఇసుక అక్రమ రవాణాకు కొంత మేరకు బ్రేకులు వేసారు. అయినప్పటికి ఇంక ఇప్పటికి రాత్రివేళల్లో ఇసుక అక్రమ రవాణ జరుగుతూనే ఉంది.

### జెసిబి ఓనర్లతో.. ఒక అధికారి వాగ్వాదం..

మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తోడుతున్న జెసిబిలు ఒక్క జమ్మికుంట ప్రాంతంలోనే సుమారు 10 ఉంటాయి. అందులో నాలుగు జెసిబిలకు వాగు నుండి ఇసుక తోడుడు తప్ప.. మరో పని ఉండదు. టిప్పర్లకు, ట్రాక్టర్లకు అంతో.. ఇంతో.. అధికారులకు మాములు ముడుతున్నాయి కానీ, జెసిబిల తరుపున ఆశించినంత సొమ్ము రావడంలేదని ఒక అధికారి జెసిబిని, టిప్పర్‌ను వావిలాల ప్రాంతంలో పట్టుకుని ఒకదాన్ని స్వాధీనం చేసుకుని జురుమానా విధించగా, మరో వాహనాన్ని వదిలివేయడంతో సంబంధిత జెసిబి ఓనర్ ఆ పోలీస్ అధికారితో వాగ్వాదానికి దిగారు. నువ్వు చేస్తున్న అరచకాలపై మీ జిల్లా బాస్‌కు అదారాలతో ఇస్తానని ఆ జెసిబి ఓనర్ అధికారితో వాగ్వాదానికి దిగాడు. ఆ అధికారి ఇప్పటికి మండలంలో పలు సంఘటనలలో వివాదస్పదుడు కాగా, ఒక గ్రామపంచాయితీ కార్యదర్శిని నీ ఉద్యోగం పికిస్తా.. నీ బట్టలు ఊడదీస్తా.. అని బెదిరింపులకు గురిచేసిన ఆడియో ఇప్పటికి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంది. అయిన ఆయనపై ఎలాంటి చర్యలు లేవని ఈ ప్రాంత ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

### కలెక్టర్, ఎస్పి, మైనింగ్ ఎడిలు ఆకస్మిక తనిఖీ..

గత కొద్ది రోజుల క్రితం జిల్లాలోని పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ ఉన్నతాధికారి మహ్మద్ గౌస్ అలం, ఎసిపి మాధవి, మైనింగ్ ఎడిలు వీణవంక మండలం చల్లూరులోని ప్రభుత్వ ఇసుక రీచ్ పాయింట్‌కు వచ్చి ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు ఈ ప్రాంత అధికారుల్లో కొంత చలనం వచ్చింది. వచ్చిన ఉన్నతాధికారులు రీచ్ నుండి బయటకు సరఫరా అవుతున్న ఇసుక నియమ నిబంధనలు, లోడింగ్ పాయింట్, సీసీ కెమెరాల పనితీరు వీటిని పరిశీలించారు. ఇది ప్రభుత్వ రీచ్ కావడంతో అప్పటికే రాత్రి పొద్దుపోవడంతో ఈ ప్రాంత అక్రమ ఇసుక రవాణదారులకు, ఈ ప్రాంత అధికారులకు బతికి బట్టకట్టినంత పనైంది. ఇప్పటికైన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, వీణవంక మండలాల నుండి హన్మకొండ, హైద్రాబాద్ నగరాలకు అక్రమ ఇసుక జరగకుండా అరికట్టి కొట్లాది రూపాయల ప్రభుత్వానికి చెందవల్సిన ధనాన్ని కాపాడాలని రెండు మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని, జిల్లా ఉన్నతాదికారులను చేతులెత్తి వేడుకుంటున్నారు.

# భరోసాకు మంగళమేనా?

మొదటిపేజీ తరువాయి

### అన్నదాతల ఎదురుచూపులు..

యాసంగి సీజన్ అక్టోబరు 1 నుంచి ప్రారంభమవుతుంది. కాగా.. సీజన్ ప్రారంభం నాటికే రైతు భరోసాను ప్రభుత్వం అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది. కాగా.. సాగు సీజన్ ప్రారంభమై నాలుగు నెలల గడుస్తున్నా డబ్బులను ప్రభుత్వం వేయలేదు. దీనికి తోడు జిల్లాలో పంటల సాగు పనులు చివరి దశకు వచ్చాయి. జిల్లాలో ఎక్కువగా వరి, పత్తి పంటలను రైతులు సాగు చేస్తుంటారు. కొనరావుపేట మండల వ్యాప్తంగా ఈ యాసంగిలో 25000 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతా. యని అధికారులు అంచనా వేసుకున్నారు. ఇందులో అత్యధికంగా 23420 ఎకరాల్లో పైనే వరి సాగవుతుందని భావిస్తున్నారు. కాగా... మండలం లో వరి సాగు ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిందిది. మరో 10 శాతం నాట్లు ఈ వారంలో పూర్తి కానున్నాయి. వరి నాట్లు పూర్తయినా రైతు భరోసా రాకపోవడంతోఅన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.. గతంలో కొన్ని పర్యాయాల్లో రైతుభరోసా సొమ్ము జమ కాని విషయాన్ని గుర్తు చేసు కుంటూ ఈసారి కూడా ప్రభు త్వం జమ చేస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నార కొనరావుపేట మండల వ్యాప్తంగా సుమారు 14 వేల రైతులకు రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందాల్సి ఉంది. మండలంలో 28 గ్రామాల లో గడిచిన వానాకాలం సీజన్లో 15500 మంది రైతులు రైతు భరోసాకు అర్హులుగా గుర్తించారు. రైతు భరోసా కింద ప్రభుత్వం ఎకరాకు ఏడాదికి రూ.12వేల చొప్పున అందిస్తుంది. ఒక్కో విడత కింద ఎకరాకు రూ.6వేలు జమ చేస్తుంది. ఈ లెక్కన జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్లో 14000 మంది రైతులకు సుమారు రూ.1.70 కోట్లు జమ అయ్యాయి. కాగా.. ఈ సీజన్ లోనూ దాదాపు అంతే మొత్తంలో రైతు భరోసా కింద మండలానికి రావాల్సి ఉంది.

### శాటిలైట్ ఆధారిత సర్వే తర్వాతేనా?

రాష్ట్ర వ్యాప్తంగా రైతుభరోసా డబ్బులను ఈ సీజ న్ నుంచి శాటిలైట్ ఆధారిత సర్వే ఆధారంగా జమ చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలు స్తోంది పంటలు సాగు చేయని, సాగులో లేని భూములకు రైతు భరోసాను ఇవ్వవద్దన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత పంటల సర్వే నిర్వ హించి సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ సర్వేపై ఇంతవరకూ ఎలాంటి ప్రక్రియ రాలేదు సాగు పూర్తవుతున్నా పెట్టుబడి సాయం కోసం అన్నదాతలు ఎదురు చూస్తున్నారు ఇంతకూ సర్వే నిర్వహి స్తారా?, సర్వే లేకుండా వానాకాలం మాదిరిగానే జమ చేస్తారా? అన్నది తేలాల్సి ఉంది. కాగా.. నేడో, రేపో మునిసిపల్ ఎన్నికల షెడ్యూల్ వస్తే రైతుభరోసా విడుదలకు ఎన్నికల్ కోడ్ అడ్డంకిగా మారు తుందా.. అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. అదే జరిగితే మునిసిపల్ ఎన్నికలు ముగిసే నాటికి ఫిబ్ర వరి మూడో వారం వస్తుంది. దీంతో ఆ తర్వాతే డబ్బులు జమ అయ్యే అవకాశాలు ఉంటాయి.

# గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలి

ఎంపీ అరవింద్ ఒంటెద్దు పోకడలు మానుకోవాలి

ఎంపీపై జగిత్యాల బిజెపి సీనియర్ నేతల ధ్వజం.

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

గెలుపు గొర్రెలకే టికెట్లు ఇవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు40 ఏళ్ల పాటు కాంగ్రెస్ లో పని చేసిన జీవన్ రెడ్డిని కాంగ్రెస్ నాయకత్వం ఇబ్బంది పెట్టడం తనకు బాధ కలిగిస్తుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించడాన్ని జగిత్యాల బిజెపి సీనియర్ నేతలు తీవ్రంగా ఖండించారు. శనివారం బిజెపి సీనియర్ నేతలు సీపెల్లి రవీందర్, అంకార్ సుధాకర్, బాసెట్టి ప్రభాకర్, రచనలు వెంకట్రాజం, రత్నాకర్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్,నవ్వోతు సురేష్, మహేందర్ తదితరులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడిగా పోటీచేసిన ధర్మపురి అరవింద్ గెలుపు కోసం ప్రాణాలకు తెగించి పనిచేసిన బిజెపి సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకుండా ఇబ్బందులు పెడుతూ పరాయి పార్టీ నాయకుల పై ఎంపీ సానుభూతి ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని జగిత్యాల జిల్లాలో పార్టీని ఎంతవరకు బలోపేతం చేశాడో చెప్పాలని నిలదీశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని జగిత్యాలలో ప్రాణాలకు తెగించి పనిచేసిన అనేకమంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను పార్టీకి దూరం చేసి ఎలాంటి ప్రజాదరణ లేని నాయకులను వెంటేసుకొని అడపాదడపా జగిత్యాలలో ప్రెస్ మీట్ పెట్టి వెళ్ళడమే తప్పా పార్టీ బలోపేతం కోసం అర వింద్ చేసిందేమీ లేదన్నారు. ఎంపిగా ఉన్న ధర్మపురి అరవింద్ గత మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం ఒక్కసారి కూడా జగిత్యాలలో అడుగుపెట్టలేదని, కార్య కర్త లమంతా కృషిచేసి పట్టణంలో 13వేల పై చిలుకు ఓట్లను సాధించామని తెలిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేసిన భోగ శ్రావణి కోసం ఎంపీ తో పాటు రాష్ట్ర నాయకత్వం, జాతీయ నాయకత్వం ప్రచారం నిర్వహించినప్పటికీ జగిత్యాల పట్టణంలో కేవలం 15 వేల ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా బిజెపి ఇన్చార్జి భోగ శ్రావణి హైదరాబాదు కే పరిమితం కావడం, ఎంపీ అరవింద్ జగిత్యాలముఖం కూడా చూడకపోవడంతో కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కనీసం కార్యకర్తలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్న సీనియర్ పార్టీ కార్యకర్తలను కాదని ప్రజాదరణ లేని తమ అనుయాయులకు బీ ఫాం లు కట్టపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.



# జడ్జిలచే బాల్య వివాహ చట్టం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో జడ్జిలచే బాల్య వివాహ చట్టం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ (జగిత్యాల) రత్న పద్మావతి గారి ఆదేశాల మేరకు గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ (జగిత్యాల)లావణ్య , గౌరవ జూనియర్ సివిల్ జడ్జ(కోరుట్ల) పావని కలిసి బీర్పూర్ లో గల ప్రైవేట్ పాఠశాలలో దాదాపు 300 మంది విద్యార్థులకు బాల్య వివాహ చట్టం గూర్చి, పోషకాహారం, రుతు సంబంధ శుభ్రత, విద్య యొక్క ప్రాధాన్యత, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గూర్చి మరియు కొత్త వాళ్ళతో ఎలా ఉండాలి, ఏదైనా తప్పు జరిగినప్పుడు తల్లిదండ్రులకు, టీచర్లకు తెలియజేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి గౌరవ జడ్జిలు లావణ్య, పావని మరియు బీర్పూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు, స్కూల్ యాజమాన్యం సూర్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కట్ల కిరణ్ కుమార్, కరస్పాండెంట్ శ్రీమతి, జీవిత, అక్కడ మీకు ఇన్చార్జి పుష్పలత, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

అప్పన్నపేటలో అలుముకున్న విషాద ఛాయలు

మిన్నంటిని కుటుంబ సభ్యుల రోధనలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన పెద్దపల్లి అప్పన్నపేటలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బూరుగు సదయ్య అనే గీత కార్మికుడు శనివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు జారి చెట్టుపై నుండి పొలంలో పడిపోయాడు. పొలంలో రుకుపోయిన సదయ్య ఊపిరాడక అక్కడికక్కడే మరణించాడు. గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన వచ్చి చూడగా అప్పటి సదయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పెద్దపల్లి రూరల్ ఎస్ఐ బుద్ధె మల్లేష్ సు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికుడు తాటి చెట్టుపై నుంచి కిందపడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

# రైతుల మోటార్ వైర్లు,వడ్ల చోరీ కేసును ఛేదించిన జగిత్యాల టౌన్ పోలీసులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



.జగిత్యాల పట్టణ పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన రైతు బత్తుల శ్రీధర్ తన వ్యవసాయ బావి వద్ద మోటార్‌కు బిగించిన కాపర్ వైర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టుపక్కల రైతుల పొలాల నుంచి కూడా మోటార్ వైర్లు, వరి కల్లాల నుంచి 10 క్వింటాళ్ల వడ్లు మొత్తం కలిపి సుమారు 62,500 రూపాయల విలువైన సొత్తు దొంగతనానికి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్.ఐ. ఎన్. సధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి శనివారం రోజున జగిత్యాల పట్టణంలోని చిన్న కెనాల్ ఏరియా, కరీంనగర్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతున్న బత్తుల సారవ్వ,గంట రాజవ్వ,బత్తుల సమ్మవ్వ,బత్తుల మంజుల,బత్తుల సారవ్వ. అనే ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి మండలం, సనుగుల గ్రామానికి చెందిన వీరు ప్రస్తుతం బిక్షాటన నిమిత్తం జగిత్యాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీలో నివాసం ఉంటున్నారని,పోలీసులు పంచుల సమక్షంలో విచారించగా,నిందితులు నేరం చేసినట్లు ఒప్పుకున్నారు.వారి వద్ద నుండి దొంగిలించిన సొత్తును అమ్ముకోగా వచ్చిన మొత్తం 62,500 నగదును పోలీసులు రికవరీ చేసి, నిందితులను అరెస్ట్ చేశారు.అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, దొంగలను పట్టుకొని సొత్తు రికవరీ చేసిన జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్, ఎస్.ఐ. ఎన్. సధాకర్ వారి సిబ్బందిని జగిత్యాల ఎస్డిపిఓ డి. రఘు చందర్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేరాలు-దారుణాలు

# గాయపడిన వ్యక్తి ఇంటి వద్దకి వెళ్ళి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు

-- ఎఫ్ఐఆర్ నమోదు... సిఐ నవీన్



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన కోడెం రమేష్ కుమారుడు ఇంద్ర తేజ డిసెంబర్ 4, 2025 సాయంత్రం 6 గంటల సమయంలో కమలాపూర్ గ్రామ శివా రులో జరిగిన ప్రమాదంలో గాయ పడ్డారు. ఈ ఘటన కారణంగా అతను పోలీస్ స్టేషన్‌కు రాలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని గాయపడిన వ్యక్తి కమలాపూర్ ఎస్‌హెచ్ఓ కి ఫోన్ ద్వారా శనివారం తెలియజేశారు. వెంటనే కమలాపూర్ సిఐ నవీన్ ఎస్ఐ దిలీప్, కానిస్టేబుల్ ఉదయ్ లను ఫిర్యాదుదారుని ఇంటి వద్దకే పంపించి, అతని నుండి ఫిర్యాదు తీసుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సిఐ పి. నవీన్ తెలిపారు.

# గ్రామసభలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-సర్పంచ్ గండి నారాయణ



**రుద్రంగి ప్రభాత వార్త:**రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ ఆధ్వర్యంలో మొదటి గ్రామసభ నిర్వహించారు.ఇట్టి గ్రామసభలో పాలకవర్గంతో పాటు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి అలాగే జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు.రోడ్డుకు ఇరువైపుల ఉన్న పంటపొలాల చుట్టూ నీటి నిల్వలు ఉండేలా ఉపాధిహామీ పథకం ద్వారా గుంతలు తీయడం జరుగుతుందని రైతులు ముందుకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధిహామీ ద్వారా పండ్ల తోటల పెంపకం మొక్కలకు గుంతలు తీయడం వంటి పనులను చేపడుతున్నట్టు తెలిపారు,గ్రామ ప్రజలు మాట్లాడుతూ. గ్రామ పంచాయితీ, ప్రభుత్వ భూములు ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కబ్జాకు గురైన గ్రామ పంచాయితీ స్థలాలను ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ కార్యాలయాలు స్కూళ్ళు నిర్మించాలని అన్నారు.గ్రామంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సెస్ సిబ్బందిని కోరారు.వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజు తగ్గించాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ మాట్లాడుతూ.గ్రామ సభ లో చర్చించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా పాలకవర్గం పని చేస్తుందని అన్నారు.గ్రామ పంచాయితీ స్థలాలను గుర్తించి కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామంలో నీటి సమస్య విద్యుత్ సమస్య పారిశుద్ధ్య సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని అన్నారు.ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ నుంచి పీహెచ్‌డీ సాధించిన అంతర్గాం వాసి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ నుండి డా.ఎం.ఏ. షకూర్ డోప్డ్ లాంతనమ్ మాంగనైట్ నానోపార్టికల్స్ యొక్క నిర్మాణ,దృశ్య , అయస్కాంత ధర్మాలపై పరిశోధన అనే పరిశోధనా అంశంపై పీహెచ్‌డీ పట్టా సాధించారు.ఈ పరిశోధనను జే ఎన్ టియుహెచ్-యుసిఇ సుల్తాన్‌పూర్ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డా.కె.విజయకుమార్ మార్గదర్శకత్వంలో, హైదరాబాద్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ భౌతిక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డా. జి. నరసింగరావు సహ మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు డా. షకూర్‌ను అభినందించారు.వీరు ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పెద్దపల్లిలో సహాయ భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.

# గణతంత్ర వేడుకల్లో నృత్యఖని ఉజ్వల

ఢిల్లీ ఎర్రకోటపై కూచిపూడి ప్రదర్శనకు ఎంపిక

గోదావరిఖని , ప్రభాతవార్త:



దేశ రాజధానిలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అరుదైన అవకాశం పెద్దపెల్లి జిల్లాకు దక్కింది. గోదావరిఖని పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి కళాకారిణి, ఖినృత్యఖనిఖి అకాడమీ వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల ఈ ప్రతిష్మాత్మక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ప్రతి ఏటా న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో భాగంగా, ఈ నెల 26న ఎర్రకోట వద్ద జరగనున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో ఆమె తన నృత్య ప్రజ్ఞను చాటనున్నారు.రాష్ట్రం నుంచి 30 మందికి చోటుభారత సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులను ఎంపిక చేయగా, తెలంగాణ నుంచి మొత్తం 30 మందికి అవకాశం దక్కింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి ఉజ్వల ఈ బృందంలో స్థానం సంపాదించి జిల్లా ప్రతిష్ఠను జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగే ఈ వేడుకల్లో కూచిపూడి నృత్యం ద్వారా ఆమె తన కళా నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు.ఢిల్లీలో ముమ్మర సాధఇప్పటికే దేశ రాజధానికి చేరుకున్న ఉజ్వల, తన బృందంతో కలిసి రిహార్సల్స్‌లో నిమగ్నమయ్యారు. గణతంత్ర పరేడ్ పర్వదినాన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని నుంచి జాతీయ వేదికపై నాట్య ప్రదర్శన ఇచ్చే స్థాయికి ఎదగడం పట్ల పలువురు కళాకారులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తరతరాల వారసత్వమైన కూచిపూడి కళకు ఉజ్వల మరిన్ని విజయాలు చేకూర్చాలని వారు ఆకాంక్షి ంచారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కల్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన విప్‌ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్ ప్రభాతవార్త .



పేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని. ప్రభుత్వం ప్రజలకు తోడ్పాటు అందిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున పిప్ ఆది శ్రీనివాస్ కథలాపూర్ మండలంలో పర్యటించారు కథలాపూర్ మండలం కేంద్రంలో చర్చ్ 25 వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.. అనంతరం సిరికొండ గ్రామంలో అర్హులైన 88 మంది లబ్ధిదారులకు 88 లక్షల విలువైన కల్యాణ లక్ష్మి శాదీ ముబారక్,44 మంది లబ్ధిదారులకు 15 లక్షల 97 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు..గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు.. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోల సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. .పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం 200 కొట్లు ప్రభుత్వం మంజూరు చేశారని పేర్కొన్నారు..రాష్ట్రంలోని ఎస్సి, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్య అందిస్తున్నామన్నారు.. రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు..కుడి ఎడమ కాలువ భూ సేకరణ పూర్తి అయ్యిందని పనుల్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి మల్యాల గ్రామంలో ఎత్తిపోతల పథకానికి అంకురార్పణ చేశారని అప్పటి ఎమ్మెల్యే రాజేశ్వర రావు తన ఆత్మకథ లో ఎల్లంపల్లి ద్వారా మన ప్రాంతానికి సాగు నీరు వస్తుందని అన్నారని గుర్తు చేశారు..కథలాపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఏం సి చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూలూరు సర్పంచ్ ఎండి అజీమ్.జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కథలాపూర్ సర్పంచ్ ధ్యావనంది శేఖర్ సిరికొండ సర్పంచ్ ముదాం రవి తక్కలపల్లి సర్పంచ్ భూపెల్లి రాజగంగారం నాయకులు వెలిచాల సత్యనారాయణ. పులి హరిప్రసాద్. రవి.అల్ల కొండ లింగం గౌడ్. ఎగరపు శ్రీహరి. హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## కోరుట్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని స్థానిక కావేరీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన 646 మహిళా స్వశక్తి సంఘాలకు సుమారు రూ.2 కోట్ల 62 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలు, కోరుట్లలో రూ.18.70 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు, శంకుస్థాపన చేశారు. తదుపరి 2025 26 సంవత్సరానికి గాను 2 లక్షల 72 వేల రూపాయల వ్యయంతో 3632 స్కూల్ విద్యార్థులకు చెందిన యూనిఫామ్ తయారీ పనిని మహిళా సంఘాలకు అందజేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించి, చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించుకునేలా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని చెప్పారు. మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు పునాదులని, వారు బలపడితే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలకంటే భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్

**మహిళల సాధికారతే ప్రభుత్వ అజెండా**

**సంక్షేమంలో దూసుకుపోతున్న ప్రజా ప్రభుత్వం**

**మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్**

కోరుట్ల, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకొని విప్లవాత్మక పథకాలను అమలు చేస్తోందని, సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని రాష్ట్ర మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.కోరుట్ల పట్టణంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని తొలిసారిగా కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఉద్యోగాలు, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం మహిళలు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రయాణం చేయగలుగుతున్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం బాటలు వేస్తోందని తెలిపారు. చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాల ద్వారా మహిళలు కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశాలు కలుగుతున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులతో పాటు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా పెద్ద భరోసాగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు తీసుకొస్తున్నాయని అన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్వశక్తి సంఘాల భవనాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు

కథలాపూర్ ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నిధుల నుండి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మహిళా స్వశక్తి భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి 10లక్షలు 11సంఘాలకు గాను 1 కోటి 10 లక్షలు మంజూరు చేపించినందున శనివారం మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.బండి సంజయ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇవి పూర్తిగా కేంద్ర నిదులైనప్పటికి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేము తీసుకోచ్చాము అనడం హాస్యాస్పదం అని అన్నారు. స్థానిక నాయకులు మేము తీసుకోచ్చాము అని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు.మీరు మండలానికి రాష్ట్ర నిధులు ఎం తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు.కేంద్ర నిధులను మీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంటూ సొమ్ము ఒకరిది,సోకు ఇంకొకరిది అనే విదంగా మీరు వ్యవహారిస్తున్నారని వారు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,నరెడ్ల రవి,ఆరే శివ,సర్పంచ్ చిందం సుధాకర్,సీనియర్ నాయకులు పిడుగు ఆనంద్,దేశవేణి,సునీల్ రెడ్డి,దండిక లింగం,కంటే రాజం, కల్లెడ ప్రసాద్,దయ్యా లక్ష్మి నర్సయ్యా,చిర్ణం రాజారెడ్డి,కాసోజీ ప్రతాప్, వినోద్, శ్రీకర్, నవీన్, శ్రీను, కిషోర్ ,రాజేష్, శ్రీకాంత్,మహేందర్,సాయికిరణ్, నర్సయ్యా,శేఖర్,సాయి పాల్గొన్నారు



## సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాదిపై దాడిని ఖండిస్తున్నాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



సిద్దిపేట కోర్టు ఆవరణలో న్యాయవాది కుంచెం అశోక్ లీగల్ నోటీస్ పంపించారని ప్రత్యర్థులు భౌతికంగా దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, న్యాయ వ్యవస్థను అవమానించిన వారిపై చర్య తీసుకోవాలని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కోరుట్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా సిద్దిపేట జిల్లాలోని అన్ని కోర్టుల విధులు నిలిపి వేసి, న్యాయవాదులు కోర్టుల ఎదుట ధర్నా నిర్వహించారని న్యాయవాదులపై జరుగుతు న్న దాడులు ఆందోళనకరంగా, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. న్యాయవాదులపై ఇలాంటి భౌతిక దాడులు జరగకుండా నిరోధించాలంటే “అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్” అమలులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. సిద్దిపేట న్యాయవాదిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను కోరారు. న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

రాయికల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోని రాయికల్, మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి 42 మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల జంబో చెక్కు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి చెక్కు అందజేశారు అలాగే సెంట్రల్ లైటింగ్ సిస్టం డ్రైనేజీ వ్యవస్థ రీలింగ్ వాల్ పార్క్ మరియు ఓపెన్ జిమ్ వంటి 7.20 కోట్ల కోట్ల అంచనా తో ఐదు రకాల పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల నియోజకవర్గ రాయికల్ మున్సిపల్ పరిధిలో మా మహిళా సోదరీమ ణులు, మా చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు సుమారు 11,29,571 రూపాయల వడ్డీ రాయితీ మా మహిళా సంఘ సోదరీమణులకు మేలు జరిగే కార్యక్రమం రాయికల్ మున్సిపల్ కు సంబంధించిన సుమారు 7 కోట్ల 20 లక్షల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.మహిళా సోదరీమణుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మన తెలంగాణ రాష్ట్ర మహిళా సోదరిమణులనుఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష ్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా మరియు అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది.తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య,వైద్యం మరియు మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ,సన్న బియ్యం , మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత కరెంట్ ,సోలార్ పవర్ ప్లాంట్ లు ,పెట్రోల్ బంక్ , మహిళలకు వడ్డీ లేని ఋణాలు,అద్దెకు బస్సులు, ఉచిత స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుంది . మహిళలకు కు నైపుణ్య శిక్షణ ,సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో ప్రారంభం కాబోతున్నదని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూరాయికల్ పట్టణ మహిళా సంఘాలకు 11,29,571 రూపాయల వడ్డీలేని రుణాలు పంపిణీ అదేవిధంగా రాయికల్ మున్సిపల్ కు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేస్తూ ఈరోజు 7.20 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనుల కొరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

ఇబ్రహింపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ బాస శ్రావణ్ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. అమెరికా నివాసి అయిన తుమ్మల సతీష్ కుమార్ విజయలక్ష్మి దంపతుల సహకారంతో ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ బాస శ్రావణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి తన స్నేహితురాలైన అమెరికా నివాసి తుమ్మల విజయలక్ష్మిని పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరగా స్పందించిన ఆమె 25 వేల రూపాయల విరాళాన్ని అందజేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం దాతలు ముందుకు రావడం శుభ సూచకమని, పాఠశాల అభివృద్ధిలో ఎన్నారైలితోపాట గ్రామస్తులు పాలుపంచుకోవాలని కోరారు. తన స్నేహితురాలు ద్వారా పాఠశాలకు విరాళం అందించిన ప్రధానోపాధ్యాయురాలు గుర్రాల విజయలక్ష్మి సర్పంచ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మధు, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, పాఠశాల చైర్మన్ బోడ భాగ్య, హై స్కూల్ హెచ్ఎం భూపతి, ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, మంజునాథ్, వేదశ్రీ, అశోక్, రాజేంద్రప్రసాద్, స్వామి, భూలక్ష్మి, సుమతి, వనిత, ఉదయశ్రీ, రత్నమాల, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గేటు అందజేత

ప్రభాతవార్త కోనారావుపేట:



తను చదివిన పాఠశాలకి తనవంతుగా సహకారం చేసిన పూర్వవిద్యార్థి,ప్రస్తుత ఆదికార పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్. కోనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పాత విద్యార్థి అయిన శ్రీనివాస్ కు పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు చుట్టూ పరహారి గోడ ఉండి ముందు పెద్ద గేటు ఉన్నది. కానీ స్కూల్ వెనుక అంగన్వాడీ స్కూల్ ను అనుకోని ఉన్న పరహారి గోడ కు చిన్న మార్గం ఉండడంతో రాత్రి సమయంలో ఆదారి ద్వారా స్కూల్ లోపలికి కొందరు వ్యక్తులు వచ్చి మద్యం సేవించి తలుపులు, కిటికీలు, ఫ్యానులు, మద్యం సీసాలు పాడుచేస్తున్నారని చెప్పడంతో స్పందించిన శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో నూతన గేటు చేయించి స్కూల్ కి, ఉపాధ్యాయులకు అందించారు.దీనిపై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ కుధన్యవాదములు తెలిపారు. విద్యార్థులు చేయుత తోనే పాఠశాల అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయులు అన్నారు

## వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుడికి సన్మానం

చందుర్తి ప్రభాతవార్త:



దక్షి ణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలిచిన ఉపాధ్యాయుడు కాపిల్ల నరేష్ ను శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి టీ, వినయ్ కుమార్, స్థానిక సర్పంచ్ పులి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈనెల 19 నుండి 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ఆరు రాష్ట్రాలు పాల్గొనగా తెలంగాణ రాష్ట్రం తరఫున కాపిల్ల నరేష్ పాల్గొని మూడవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం నుండి దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు నరేష్ ఎంపిక అవ్వడం విద్యారంగానికి గర్వకారణం అని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన బోధనోపకరణ సామాగ్రితో పిల్లలకు సులభంగా చదవడం,రాయడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభాతవార్త కోనరావుపేట:



సీబీఎస్ఈకి అనుబంధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ అయిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మరిమడ్లలో ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని ఏకలవ్య ప్రిన్సిపల్ రామ్ సూరజ్ యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో దరఖాస్తు చేయదలచిన వారు షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గానికి చెంది ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు, అభ్యర్థులు ఈ నెల 31 మార్చి 2013 నుంచి 31 మార్చి 2016 మధ్య జన్మించిన వారై ఉండాలన్నారు. దివ్యాంగులైన పిల్లలకు రెండు సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, వారి తల్లితండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలుగా, గ్రామీణ ప్రాంతాలలో 1.5 లక్ష లకు మించకూడదని అన్నారు. దరఖాస్తుల చివరి తేది ఫిబ్రవరి. 20. 2026 వరకు సమర్పించవ చ్చని తెలిపారు. 6వ తరగతిలో మొత్తం 60 సీట్లు ఉంటాయి. వీటిలో 30 సీట్లు బాలురకు, 30 సీట్లు బాలికలకు కేటాయించబడ్డాయని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## హరికిషన్ కు కీలక బాధ్యతలు

బాల్ రాజ్ పల్లి నాయకుడికి సముచిత స్థానం

పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడిగా నియామకం

జూలపల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం పెద్దపల్లి జిల్లా నూతన ఉపాధ్యక్షుడిగా జూలపల్లి మండలం, బాల్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన కోరుకంటి హరికిషన్ నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లావుడ్యా రాములు నాయక్ ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని సోషల్ మీడియా ద్వారా అందజేశారు.హరికిషన్ ఈ బాధ్యతల్లో ఐదేళ్ల పాటు కొనసాగనున్నారు. సంఘం బలోపేతానికి,ఉప సర్పంచుల సమస్యల పరిష్కారానికి హరికిషన్ కృషి చేస్తారని రాష్ట్ర కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.వ్యక్తిగత వివాదాలకు తావు లేకుండా,సంఘ చైతన్యం కోసం నిరంతరం శ్రమించాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారు.తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యత అప్పగించినందుకు హరికిషన్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని ఉప సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు.హరికిషన్ నియామకం పట్ల బాల్ రాజ్ పల్లి గ్రామస్తులు,మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణి ఆర్జీ 2లో ఉత్తమ ఉద్యోగులు వీరే

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2లో 6 ఉత్తమ ఉద్యోగులను, ఒక ఉత్తమ అధికారిని, ఒక ఉత్తమ సింగరేణీయన్‌ను యాజమాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో వెంకటేష్ గౌడ్, ఫిట్టర్, వకిల్ పల్లి మైన్, మేడ తిరుపతి రెడ్డి, ఇపి ఆపరేటర్, ఓసిపి3, నీలం కొమరయ్య, కన్వేయర్ ఆపరేటర్ సిహెచ్‌పి ఓసిపి3, వేగోలపు నవీన్ కుమార్, కోల్ కట్టర్ వకిల్ పల్లి మైన్, తిప్పరపు రామ్ మోహన్, ఇపి ఆపరేటర్, ఓసిపి3, ఉత్తమ సూపర్వైజర్‌గా బుద్దార్థి బాపు, సీనియర్ మైనింగ్ సర్దార్, వకీల్ పల్లి, ఆర్జీ 2లు ఎంపికయ్యారు. అదేవిధంగా ఉత్తమ అధికారిగా మనోజ్‌కుమార్ అడిషనల్ మేనేజర్ ఓసిపి 3, ఉత్తమ సింగరేణీయన్‌గా పి.మల్లారెడ్డి హెడ్ ఓవర్‌మెన్ ఓసిపి 3లు ఎంపికయ్యారు. ఉత్తమ ఉద్యోగులను ఆర్జీ 3 ఏరియాలో జరిగే వేడుకల్లో, ఉత్తమ అధికారి,ఉత్తమ సింగరేణీయన్‌ను కొత్తగూడెంలో జరుగనున్న వేడుకల్లో సన్మానించి, బహుమతులు ప్రదానం చేయనున్నారు.

## అంగన్వాడీ పిల్లలకు పరిశుభ్రత పట్ల అవగాహన

- ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత,మంచి అలవాట్ల గూర్చి అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత పేర్కొన్నారు.మండలంలోని ఆత్మకూర్,పాటి మీదితండా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం మన ఊరుమన అంగన్వాడీ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఈసిసిఈ కార్యక్రమం లో భాగంగా పిల్లలకు చిత్రలేఖనం,మొక్కలు నాటడం,తదితర విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చిట్యాల రాజార్నా,పుల్ల జగన్ గౌడ్,ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి కృష్ణవేణి,అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి,రాజేశ్వరి,ప్రమీల, ఏఎన్ఎం వసంత, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం

## -బీఎల్‌ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని, బాధ్యతాయుతమైన ఓటరుతోనే బలమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని బీఎల్‌ఓ రాష్ట్ర అధ్యక్షురాలు నజీమా బేగం పేర్కొన్నారు. ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం స్థాపించబడిన సందర్భంగా 2011 నుంచి ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు, అది ప్రతి భారత పౌరుడి బాధ్యత. మనం వేసే ఒక్క ఓటు దేశ పాలన దిశను నిర్ణయిస్తుంది. ఓటు వేయకపోవడం అంటే ప్రజాస్వామ్యానికి మన వంతు బాధ్యతను విస్మరించినట్టే" అని స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ వో లు) ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు. ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు చేయడం, అర్హులైన యువతను ఓటర్లుగా చేర్చడం, ఓటరు జాబితాలో సవరణలు చేయించడం వంటి బాధ్యతలను బి ఎల్ వో లు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని ప్రశంసించారు. "ప్రజలతో



ప్రత్యక్ష సంబంధం కలిగి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్న మూలస్తంభాలు బీఎల్‌ఓలే" అని అన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి. ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మంచి పాలనకు మార్గం సుగమమవుతుంది" అని పిలుపు నిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలు, మండలాలు, గ్రామస్థాయిలో ఓటరు నమోదు శిబిరాలు, అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని అన్నారు. చివరగా నజీమా బేగం మాట్లాడుతూ "బాధ్యతాయుతమైన ఓటరు ఉన్నప్పుడే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యం. ప్రతి ఒక్కరూ తమ ఓటు విలువను గుర్తించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి" అని పిలుపునిచ్చారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## మెట్ పల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

మెట్‌పల్లి టౌన్ , ప్రభాతవార్త :





మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించి మెట్ పల్లి పట్టణ మహిళా సంఘాలకు రూ. 1,22,02,227 జంబో చెక్కులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల శాసనసభ్యులు సంజయ్ , జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి చెక్కు అందజేశారు. అలాగే మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో వాటర్ డ్రైన్స్, సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఇంటర్నల్ సిసి రోడ్లు వంటి రూ. 18.70 కోట్ల నిధులకు అంచనా పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మెట్ పల్లి మున్సిపల్స్ పరిధిలో మహిళా సోదరీమణులు, మా చెల్లెల్లు, మా అక్కలు, మా తల్లులు వడ్డీ రాయితీ మెట్ పల్లి పట్టణ మహిళా సంఘాలకు రూ. 1,22,02,227 జంబో చెక్కులను మా మహిళా సంఘ సోదరీమణులకు మేలు జరిగే కార్యక్రమని, మెట్ పల్లి మున్సిపల్ కు సంబంధించిన సుమారు రూ. 18.70 కోట్ల విలువగల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మహిళా సోదరీమణుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మన తెలంగాణ రాష్ట్ర మహిళా సోదరిమణులను ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష్యంలో భాగంగా మహిళలను ఆర్థికంగా, వ్యాపార పరంగా, అన్నిరకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన ఈరోజు అమలు చేస్తున్న సందర్భంగా మొదటి సంతకం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకం ఉచిత బస్సు మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణించిన ఉచితంగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను విద్య, వైద్యం మహిళాభివృద్ధికి ఇస్తుంది. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే ఉద్ధేశ్యంతో అన్నిరకాల పథకాలను మహిళల పేరుమీదనే అమలు చేస్తుంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహాలక్షి ్మ పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్, మహిళలకు వడ్డీ లేని ఋణాలు, అద్దెకు బస్సులు, ఉచిత



స్కూల్ యూనిఫామ్స్ అందిస్తుందన్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ, సమావేశ నిర్వహణ కోసం, 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టి త్వరలో ప్రారంభం కాబోతున్నదని అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ద్వారా రుణాలు పొంది వ్యాపారాలు ప్రారంభించాలని వాటిద్వారా ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. మహిళలు రుణాలు తీసుకొని వివిధ రకాల వ్యాపారాలు చేసి మీరు ఆర్థికంగా ఎదిగి మీ కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా మీ పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా మహిళలు ముందుండాలని కోరారు. మెట్ పల్లి మున్సిపల్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ శంకుస్థాపన చేసిన పనులు కాంట్రాక్టర్లు నాణ్యతతో పూర్తిచేయాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంక్షేమ శాఖ మంత్రి పూర్తి సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మెట్ పెల్లి పట్టణ మహిళా సంఘాలకు రూ. 1,22,02,227రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందని తెలిపారు. మెట్ పల్లి మున్సిపల్స్ కు పలు అభివృద్ధి పనులకు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు కూడా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అందువలన రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇదే ఉత్సాహంతో మహిళా సంఘాలు మరిన్ని కార్యక్రమాలు చేపట్టి వృద్ధి చెందాలని కోరారు. మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. వడ్డీ లేని రుణాలు అందించినందుకు మహిళలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళాభివృద్ధి కి తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ మెప్మా సోమిడి శివ, ఎమ్మార్వో నీతా, మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, ఎంపిడివో, మహిళా సంఘం సభ్యులు, వివిధ స్థాయి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## విద్యార్థులకు టీషర్ట్స్ అందజేసిన మాజీ సర్పంచ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



బర్దిపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బాల బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రత్యేక ఆకర్షణ కోసం టీ షర్ట్ లను మాజీ సర్పంచ్ సంగం సాగర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చి శ్రద్ధగా చదివి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీంకర్ అఖిలేష్, పంచాయతీ కార్యదర్శి దివాకర్, ప్రధానోపాధ్యాయుడు పవన్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సదానందం, ప్రదీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జనతా బీడీ కంపెనీ అధినేతలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మెట్ పల్లి జనతా బీడీ కంపెనీ, రాకెట్ టీ కంపెనీ అధినేతలు ఎండి సోహెల్, ఎండి తలహ లు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు లతో కలిసి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ అని సోహైల్, తలహ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నందయ్య, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నేత షేక్ మహమ్మద్, నాయకులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది శ్రమదానం

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త:**మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది శ్రమదానం సోమవారం జరుగనున్న రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య నేతృత్వంలో వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న అధ్వర్యంలో శనివారం రోజున కళాశాల సిబ్బంది శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై అమర్చిన కళాశాల బోర్డు నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోనికి వెళ్ళే రోడ్డుపై ఏపుగా పెరిగిన గడ్డి, ముళ్ళ చెట్లు, పనికిరాని మొక్కలను తదితర పిచ్చి మొక్కలతో పాటు చెత్త, చెదరాన్ని పారలు, గొడ్డలి, ప్లాస్టిక్ బుట్టలు వంటి పరికరాల సహాయంతో శుభ్రం చేశారు. దీంతో ఈ ప్రాంతమంతా ఆకర్షణీయంగా, అందంగా తయారయ్యింది. అనంతరం చెత్త, చెదారానికి కళాశాల సిబ్బంది మున్సిపల్ ఆటోల ద్వారా చెత్తను తరలించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కాలేజ్‌కి వచ్చే అతిథులు విద్యార్థిని విద్యార్థులకు వారితోపాటు తల్లిదండ్రులకు చూపరులకు అందంగా కనిపించే విధంగా కాలేజీని తయారు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ కె వెంకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్.ఓ.డి. మనోజ్ కుమార్ బోధనా సిబ్బంది అంజయ్య, శ్రీకాంత్, దశరథం లతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మినారాయణ, బాబు, శ్రీనివాస్, లక్ష్మి , లింగం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని,ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ , అధికారులు,సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని,ప్రతి ఎన్నికలలో తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని సూచించారు.ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయవచ్చన్నారు. ప్రపంచ దేశాలలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం కలిగిన భారతదేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి



తెలియజేయాల్సిన బాధ్యత పౌరులుగా మనందరి పైనా ఉన్నదన్నారు. ప్రజలను చైతన్యం చేయడం, వారికి ఓటు విలువ గురించి అవగాహన కల్పించడం ద్వారా ప్రజలంతా ఓటర్లుగా నమోదు చేసుకునేలా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్,యాదగిరి,ఎస్.ఐ లు,పోలీస్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త



రోడ్డు భద్రతే లక్ష్యంగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలో"అరైవ్-అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంసిరిసిల్ల పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నిర్వహించిన "అరైవ్-అలైవ్" రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీసులు ఎంత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా,ప్రజలు రోడ్లపై ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.మనం నిబంధనలు పాటించినప్పటికీ, ఎదుటివారి నిరక్ష్యం వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశముందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర డీజీపీలు రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణాల రక్షణ లక్ష్యంగా ప్రారంభించిన "అరైవ్-అలైవ్" కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం,పట్టణం, కాలనీ వరకు ప్రజల్లో అవగాహన కల్పించేలా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం వాహనాలకు రోడ్ సేఫ్టీ అవగాహన పోస్టర్లు వాహనాలకు అతికించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ కృష్ణ, ఆర్.ఐ సురేష్, ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ దిలీప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బాలికల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాలికలు సముచిత విద్యను అభ్యసించినట్లయితే సమాజంలో మహోన్నతమైన కీర్తి ప్రతిష్టలు పెంపొంది మంచి గుర్తింపు పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల ఉపన్యాస పాటలతో అలరించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం వాణి, ప్రభాకర్ లతోపాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగన్నపేటలో ముక్త్ భారత్ అభియాన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం క్షయ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి అభినయ్ ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలోని 120 మంది క్షయ వ్యాధి బాధితులకు ఆహారానికి సంబంధించిన బిస్కెట్లు తదితర అందజేశారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత పిలుపు మేరకు ముస్తాబాద్ పీపుల్స్, ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రిల కు చెందిన వైద్యులు శంకర్, సత్యనారాయణ లు 60 మంది క్షయ వ్యాధి గ్రస్తుల న్యూట్రీషన్ ఫుడ్ నిమిత్తం 6 నెలలు పాటు దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరికి ప్రతి నెల రూ. 600 విలువ గల బియ్యం, పప్పు, నూనె, పల్లి, గ్రుడ్లు , ప్రోటీన్ పౌడర్ లాంటివి ఇవ్వనున్నట్లు వైద్యాధికారి అభినయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ మహిపాల్, సిహెచ్ఓ రమేష్, టీబి నోడల్ అధికారి సీతామహాలక్ష్మి లతోపాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్య శిబిరానికి విశేష స్పందన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని సర్పంచ్ నేరెళ్ల విజయ్ పేర్కొన్నారు.హైదరాబాద్ ఆర్ ఎక్స్పర్ట్ ఈ క్లినిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి దాదాపు 200 మందికి పలు రకాల పరీక్షలు చేశారు.అవసరమున్న వారికి ఉచిత మందులు అందించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ రీజనల్ భాద్యులు డాక్టరు చేని వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాంగా ఉండాలంటే మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలోహాస్పిటల్ సిబ్బంది,ఉపసర్పంచ్ వంశీ,వార్డు సభ్యులు,కార్యదర్శి తిరుపతి,కారోబార్ అరుణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత

!సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు .మై ఇండియా .. మై ఓట్ అనే థీమ్ తో16వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల ఉద్యోగుల తో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల గ్రామపంచాయతి ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం!!ఓటర్ నమోదు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి!!25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. 18 ఏండ్ల వయసు వచ్చిన వారు అందరూ ఓటు వేయవచ్చని, నిర్ణీత వయసు వచ్చిన వారు అన్ని ఎన్నికల్లో పోటి చేసే హక్కు ఉందని తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : ఫిబ్రవరి

12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందజేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గత నెల నవంబర్ లో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి, కార్మికుల శ్రమను దోచుకునే విధంగా నాలుగు లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు కుదించి పార్లమెంట్లో చట్టాన్ని ఆమోదింప చేసుకొని, కార్పొరేట్ బహుళ పారిశ్రామికవేత్తలకు లాభం చేకూర్చుచే విధంగా ఉన్నాయన్నారు. కార్మిక కర్షక,ప్రజా, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి, వ్యవసాయ కార్మికులకు సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగించి విబి జి రాంజీ పేరుతో స్కీమ్ మార్చి చట్టాన్ని నిర్వీరం చేస్తుంది అన్నారు . రైతులకు నష్టం చేసే విధంగా జాతీయ విత్తన బిల్లును తీసుకురావడం జరిగిందని, అలాగే విద్యుత్ సవరణ చట్టం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో పేద ప్రజలపై భారాలు మోపుతుంది అన్నారు . పని గంటలు పెంచుతూ బహుళ పారిశ్రామికవేత్తలకు లాభాలు చేకూర్చే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు . వచ్చేనెల 12వ న, జాతీయ కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మన జిల్లాలో సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సిఐటియుసహాయ కార్యదర్శి శ్రీధర్, సీఐటీయూ నాయకులు బుర శ్రీనివాస్ గౌడ్, రమంచా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ గది ఏర్పాటుకు శంకుస్థాపన



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని పొత్తూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న ల్యాబ్ రూమ్ కి శనివారం గ్రామ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ నాగరాజు,వార్డు సభ్యులు బండారి మోనిక మల్లేశం, వడియాల వెంకటరెడ్డి, తోడేటి రాములు,ఆకుల అనిల్ కుమార్,ఏనుగుల మమత నవీన

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో సీఎం కప్ క్రీడల ప్రారంభోత్సవానికి ఆయన అతిథిగా పాల్గొని శనివారం ఆరంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారులు సీఎం కప్ క్రీడల్లో మంచి ప్రతిభ కణబరచి రాష్ట్రస్థాయిలో గ్రామము పేరు నిలబెట్టాలని సూచించారు.నిరంతరం ప్రాక్టీస్ చేస్తే క్రీడలతో మంచి భవిష్యత్తు ఉందని ప్రధానోపాధ్యాయులు మేకల పావని తెలిపారు.ఈ కార్యక్రమంలోస్థానిక ఉప సర్పంచ్ రాగుల శ్రీకాంత్ గౌడ్,వార్డు సభ్యులు,ఈ తరం యువజన సంఘం అధ్యక్షులు సుధగోని శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యాయ బృందం,నాయకులు,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈగల్ కాయిన్, క్రిప్టో కరన్సీ పేరుతో మల్టి లెవెల్ మార్కటింగ్ అని చెప్పి మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:ఈగల్ కాయిన్, క్రిప్టో కాయిన్ కరెన్సీ పేరుతో మల్టి లెవెల్ మార్కెటింగ్ ల ను ప్రజలు నమ్మవద్దని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో మోసం చేసిన ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ కృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని కొంతమంది వ్యక్తులు కలిసి క్రిప్టో కరన్సీ పేరుతో మల్టి లెవెల్ మార్కటింగ్ అని , చైన్ సిస్టం లో మోసం చేస్తున్నారన్నారు. ఈగల్ కాయిన్ ఆన్ లైన్ కంపనీలో ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక మొత్తం డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారు. అమాయక ప్రజల నుండి అదిక మొత్తంలో డబ్బులను ఆన్ లైన్ కంపనీలో ఇన్వెస్ట్మెంట్ చేపిస్తూ కమీషన్లు తీసుకొని మోసం చేస్తున్నారన్నారు . బాధితులు ముచ్చ రాజేందర్ విద్యానగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆడెపు శ్రీధర్ అశోక్ నగర్ , పాశికంటి లవన్ కుమార్ బి వై నగర్, వంగరి వేణు గోపాల్ ప్రగతి నగర్ ,దోమల ప్రవీణ్ బివై నగర్, మంచికట్ల సుధాకర్ నెహ్రు నగర్, సుభాష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బాలికలు సముచిత విద్యను అభ్యసించినట్లయితే సమాజంలో మహోన్నతమైన కీర్తి ప్రతిష్టలు పెంపొంది మంచి గుర్తింపు పొందవచ్చని తెలిపారు. విద్యార్థుల ఉపన్యాస పాటలతో అలరించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం వాణి, ప్రభాకర్ లతోపాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) బి. ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత. జగిత్యాల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత పరిశీలించారు. వేదిక నిర్మాణం, పతాకావిష్కరణ స్థలం, సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణం, స్టాల్స్, పార్కింగ్, భద్రతా చర్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా జరిగే కార్యక్రమాలకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ ,డి ఆర్ డి ఓ మరియు మున్సిపల్ సంబంధిత అధికారులతో సమన్వయం పెంచుతూ భద్రతా బందోబస్తును, ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఆహ్వానితులకు, విద్యార్థులకు మరియు ప్రజలకు అవసరమైన నీటి సదుపాయాలు, వైద్య సిబ్బంది, శానిటేషన్ వ్యవస్థలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పేర్కొన్నారు. పతాకావిష్కరణ అనంతరం జరిగే అట్టహాసపూరిత పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించారు. విధుల్లో ఎటువంటి నిరక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ గౌరవాన్ని నిలబెట్టేలా అన్ని ఏర్పాట్లు నాణ్యతతో చేయాలని అన్నారు. జిల్లా ప్రజలంతా గణతంత్ర దినోత్సవాన్ని గౌరవంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకోవాలని ఆహ్వానించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో మధు సూదన్, డిఆర్డిఏ రఘువరన్ డిపిఆర్వో నరేష్, మున్సిపల్ కమిషనర్ స్పందన, కలెక్టరేట్ ఏ.వో హకీం, ఎపిడి సునీత, ఎమ్మార్వో రామ్మోహన్, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, డిఆర్డిఏ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాలను నియంత్రించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్-ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ ఇన్ తెలంగాణ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,కలెక్టర్ సత్య ప్రసాద్, డిఎస్పి రఘు చందర్ తో కలిసి అరైవ్ అలైవ్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ చేపడుతున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. చిన్న చిన్న తప్పిదాలు, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల కారణాలతో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలని, వాటితో కలిగే ఇబ్బందుల పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాని పోలీస్ శాఖ నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ముఖ్యంగా ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా అవుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. అనంతరంజగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ ఒక పోలీస్ శాఖ వారి బాధ్యత కాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.

# భృణహత్యల నివారణ దినోత్సవం కరపత్ర ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

అంతర్జాతీయ భృణహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం రూపొందించిన, కరపత్రాలను, ఈరోజు ప్రముఖ పౌరాణిక పండితులు బుర్రా భాస్కర శర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుర్రా భాస్కర శర్మ మాట్లాడుతూ పురి టిలోని బిడ్డను పురిటీలోనే చంపివేయడం అతిపెద్ద నేరమని అన్నారు. కరపత్ర రచయిత తవుటు రామచంద్రం మాట్లాడుతూ, ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల యజమానుల ధన దాహం వల్లనే లింగ నిర్ధారణ పరీక్షలు చాటుమాటుగా సాగుతుండడం శోచనీయమని, చట్టంలోని కొన్ని సుగుల వల్లనే ఈ దురాచారం, కొనసాగుతుందని, తద్వారా స్త్రీ లింగ నిష్పత్తి, తగ్గిపోతుండడం ఆందోళన కలిగిస్తుందని, స్త్రీ పురుష నిష్పత్తిలో, సమతుల్యత లోపించి మగ పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని, వారు కామకులు గా, ఉన్మాదులుగా, మారుతున్నారని, సమాజానికి చేటు కలగకుండా ఉండాలంటే, స్త్రీ, పురుష నిష్పత్తి సమంగా ఉండాలని, అవసరమైతే చట్టాలను మార్చాలని, తవుటు



రామచంద్రం అన్నారు. జిల్లా వైద్యాధికారి సుజాత మాట్లాడుతూ ఎక్కడ ఇలాంటి పరీక్షలు జరిగిన, తమ దృష్టికి వస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అన్నారు. జిల్లా ఉప వైద్యాధికారి, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని స్కానింగ్ సెంటర్లో మేము తనిఖీలు చేస్తూ ఎక్కడ లోపాలు ఉన్నా వారికి జరిమానా విధిస్తూ, ఇలాంటి పరీక్షలు జరగకుండా, కఠిన చర్యలుతీసుకుంటున్నామని, తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పవురానికులు బుర్రా, భాస్కర శర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# పలు సమస్యలపై మంత్రికి విన్నవించిన ఎంఆర్పిఎస్ జగిత్యాల జిల్లా కమిటి

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ పట్టణలో పలు అభివృద్ధి కార్యక్రమలో ముఖ్య అతిథిలుగా విచ్చేసిఎస్సి ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ మరియు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ లనుకలిసిన జగిత్యాల జిల్లా ఎంఆర్పిఎస్ జిల్లా కమిటీ జగిత్యాల పట్టణంలో ఎంఆర్పిఎస్ సంఘ భవనం కావాలని మంత్రివర్యులకు మరియు ఎంఎల్ ఎ గారికి వినతిపత్రం ఇవ్వడం



జరిగింది... ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు, జిల్లా నాయకులు బిరుదులు శీను, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్, నియోజకవర్గ నాయకులు పోడేటి సునీల్, నాయకులు దుమాల రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ దుమాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల వార్త

# మోరపల్లి గోనె కాపు రైతు సంఘం అధ్యక్షునిగా బేతి లింగారెడ్డి ఎన్నిక

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ గోనె కాపు రైతు సంఘం అధ్యక్షునిగా బేతి లింగారెడ్డి, ఉపాధ్యక్షునిగా తూకుంట్ల రాజిరెడ్డి కార్య దర్శిగా కురుమ తిరుపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బేతి లింగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలపై పోరాడేందుకు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామ రైతులు పాల్గొని ఎన్నికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పత్తిరెడ్డి జలపతి రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ పాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి తండ్రి జలపతి రెడ్డి గత మూడు రోజుల క్రితం హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించి శాస్త్ర చికిత్స కాగా శనివారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆసుపత్రిలో పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

పట్టణం లోని చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు శనివారం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో మూడు నాలుగు ఐదవ తరగతి లకు హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు చిత్రలేఖనానికి సంబంధించిన పేపర్లో మరియు క్రాన్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యమని తెలిపారు. పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మొదటి బహుమతి అందుకున్న విద్యార్థులు సహస్ర శ్రీహన్సు వైష్ణవి సమన్విత రెండవ బహుమతి అందుకున్న విద్యార్థులు నిహిత విహార్ విధాన్షి సంహిత పునీత్ మూడవ బహుమతి అందుకున్న విద్యార్థులు హన్విక ప్రియ యశశ్రీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సచిన్ ప్రైమరీ ఇంచార్జ్ స్వాతి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కొండగట్టు ఆలయ అర్చకులపై వేధింపులకు గురిచేస్తున్న ఈవో పై చర్యలుతీసుకోవాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

కొండగట్టు ఆలయ అర్చకులపై వేధింపులకు గురిచేస్తున్న ఈవో పై చర్యలుతీసుకోవాలని జగిత్యాల చా. శ్రీ. వై అధ్యక్షులు రఘునందన్ డిమాండ్ చేశారు శుక్రవారం రోజున కొండగట్టులో అర్చకులు చేసిన ధర్నాకు జగిత్యాల జిల్లా చా.శ్రీ.వై సంఘం పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ,ఈవో ని బదిలీ చేయడమే కాకుండా తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇకముందు ఇలాంటి సంఘటనలు జరిగిన ఈ సమస్య పరిష్కారం కాకపోయినా చా.శ్రీ.వై జిల్లా శాఖ తరపున కొండపై నిరవధిక ధర్నాలు చేయడానికి వెనుకాడబోమని చా.శ్రీ.వై జిల్లా అధ్యక్షులు రఘునందన్ తెలిపారు ఈ కార్యక్రమంలో మనోహర్ స్వామి, శ్రీనివాస్ ,లక్ష్మీనారాయణ విద్యాసాగర్ ,గోపాల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడంతో ప్రాణాపాయం దుస్థితులను తప్పించి ఆరోగ్య సౌభాగ్యాలను కల్పించవచ్చని ప్రముఖ ఆంకాలజిస్టు డాక్టర్ వంశీ చేతన అన్నారు. శనివారం కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో లియో క్లబ్ ఆఫ్ అల్ఫోర్స్ ఏర్పాటు చేసిన "క్యాన్సర్ అవగాహన కార్యక్రమం"లో ప్రముఖ వక్తగా హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ప్రపంచ మానవాళిని కలవరపరుస్తున్న నిశ్శబ్ద విపత్తు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పొగాకు దురలవాటు, ఆల్కహాల్ సేవనం, ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం చేయడం, అధిక బరువును తగ్గించుకోవడం, ఏడాదికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మానవ శరీరంలో ఎలాంటి గడ్డలు ఏర్పడినా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని సూచించారు. తొలి దశలో గుర్తించడం ద్వారా పూర్తి చికిత్స చేయవచ్చని భరోసా ఇచ్చారు. శరీరంలోని ఏ అవయవానికైనా క్యాన్సర్ వ్యాధి సోకవచ్చని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్య అతిథి డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 100 రకాలకు పైగా క్యాన్సర్ వ్యాధులు ఉన్నాయని, వాటిలో మహిళలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వస్తాయన్నారు. పురుషులకు నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులకు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడానికి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల లియో క్లబ్బు సభ్యులను అభినందించారు. కార్యక్రమ అనంతరం డాక్టర్ చేతనను లియో సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ అధ్యక్షురాలు సహశ్రీ, లియో ఆసిఫా, తపస్విభూ, విద్యలతో పాటు 150 మంది లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




# 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డిగెలుపు లక్ష్యంగా పని చేయాలని కవ్వంపల్లి పిలుపు..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూరు) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి పేరు ఖరారైంది. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో అల్గునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న వారి సమ్మతితో గోపు మల్లారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, నాయకులు, కార్యకర్తల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమేనని, ఎన్నికల సమయంలో వాటి గురించి ఏమాత్రం ఆలోచించకుండా పార్టీ ఖరారు చేసిన అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలన్నారు. ఎమ్మెల్యేగా తాను ఇప్పటి వరకు అల్గునూరు గ్రామానికి వివిధ అభివృద్ధి పనులకు 3 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. 8వ డివిజన్ లో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధం వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి పనులు చేయించగలిగే అవకాశం ఉంటుందన్నారు. గోపు మల్లారెడ్డి విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా గోపు మల్లారెడ్డి నిలుస్తారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డి గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం తప్పకుండా ఉంటుందని, నిబద్ధతతో పని చేసిన వారిని ఎప్పటికీ మరిచిపోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అన్నమనేని నర్సింగరావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కంది లక్ష్మీనారాయణ గౌడ్, గోపు మల్లారెడ్డి, జాప ప్రశాంత్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, తోర్తి అరవింద్, చింతం కిష్టయ్య, కంబాల లింగయ్య, పురంశెట్టి అనోహర్, కాతా కొమురయ్య, ముంజ శ్రీకాంత్, ముంజ రాములు, ఐతం మహేష్, కొమ్ము శ్రీనివాస్, మహేష్ యాదవ్, వీణెంక రవీందర్, సిల్లా రాములు , కుమార్, వినోద్, జంపయ్య, సాజిద్, కిరణ్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఘనంగా నిర్వహిస్తాం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తామని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరగబోయే వన దేవతల జాతరను పురస్కరించుకుని శనివారం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి రేకుర్తి సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించారు. వన దేవతలను ముందస్తుగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వన దేవతల జాతర నగరపాలక సంస్థ ద్వారా చేస్తున్న ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను పరిశీలించి, జాతర పరిసర ప్రాంతాల్లో పర్యటించి చదును చేసిన పార్కింగ్ స్థలాలు, తాత్కాలిక మరుగు దొడ్లు, దుకాణ సముదాయాల ఏర్పాటుకు స్థలాలను తనిఖీ చేసి పరిశీలించారు. వన దేవతల జాతర నిర్వహణలో చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని రేకుర్తి, బొమ్మకల్ ప్రాంతాల్లో జరిగే వన దేవతల జాతర నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు వన దేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని, ఆ దిశగా అధికారులకు ముందస్తు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర పరిసరాల్లో ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పార్కింగ్ స్థలాల చదును చేయడంతో పాటు గుంతలు ఉన్న చోట స్టోన్ డస్ట్ పనులు చేయడం జరిగిందన్నారు. వచ్చే భక్తుల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. విద్యుత్ సౌకర్యం, త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్, తాత్కాలిక మరుదొడ్ల ఏర్పాటు, ప్రత్యేక పారిశుధ్యం, వన దేవతల దర్శనానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి క్యూలైన్స్, మెడికల్ క్యాంపు, భద్రతా చర్యలు తదితర అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని తెలిపారు. సమ్మక్క సాలమ్మ గద్దెల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. జాతరలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. మూడు రోజుల పాటు ఘనంగా జరిగే వన దేవతల జాతరకు నగరపాలక సంస్థ ద్వారా భారీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులు ప్రశాంత వాతావరణం లో అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవాలని పిలుపు నిచ్చారు.



# వినోదాత్మక క్రీడలతో రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

జిల్లా రవాణాశాఖ డి.టి.సి పి.పురుషోత్తం ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఇరువై నాలుగవ రోజు శనివారం తిమ్మాపూర్ మండల కేంద్రం లోని జిల్లా రవాణాశాఖ కార్యాలయం ఆవరణ లో సారధి చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ లో రోడ్ అవేర్ నేస్ కు సంబంధించిన క్రీడల ను నిర్వహించడం జరిగింది. సారధి పార్క్ లో మహాత్మ జ్యోతిబా పూలే పాఠ శాల, సెంట్ థామస్ పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఫన్ బేస్ డు ఎడ్యుకేషనల్ యాక్టివిటీస్ లో భాగం గా స్నేక్స్ అండ్ ల్యాడర్స్ విత్ ట్రాఫిక్ సైన్స్ ,లూడో విత్ ట్రాఫిక్ సైన్స్ లాంటి ఆటల్లో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల ను అరికట్ట డానికి తీసుకోవాల్సిన చర్యల పై విద్యార్థులుప్రదర్శించిన నాటిక స్కిట్ ఆహూతులను ఎంతో ఆకర్షించింది. తద్వార రోడ్ సేఫ్టీ అవేర్ నేస్ ని పెంపొందించుకుని భద్రత తో కూడిన రహదారి ప్రయాణాల కు ఉపయోగపడే వినోదాత్మక క్రీడలను ఏ.యమ్.వి.ఐ లు, స్రవంతి, హరిత లు నిర్వహించారు. ఈ కార్య క్రమం లో ట్రైనర్ సారిక, బాలు, పాషా ,శ్రీని వాస్ తదితర రవాణాశాఖ సిబ్బంది తో పాటు ఎనభై మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. డి.టి.సి పి. పురుషోత్తం, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్ర వర్తి ఈ కార్య క్రమాన్ని దిగ్విజయం గా నిర్వహించడానికి సహకరించిన యమ్.జె.పి.బి.సి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్స్ పాల్ కు మరియు సెంట్ థామస్ స్కూల్ ప్రిన్స్ పాల్ కు ధన్య వాదాలు తెలపడం తో పాటు ఈ కార్య క్రమాన్ని విజయ వంతం గా నిర్వహించిన ఏ.యమ్.వి.ఐ లు స్రవంతి, హరిత లను అభినందించారు.



# అల్ఫోర్స్ లో వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువల పట్ల అవగాహన కల్పించాలని, సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని డి.సాధన (అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి), అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లు అన్నారు. శనివారం రేకుర్తి రోడ్ లో గల ఒ ప్రైవేట్ వేడుక మందిరంలో నిర్వహించినటువంటి "తరంగ్" పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు సమాజం గురించి అవగాహన కల్పించాలన్నారు. చక్కటి ప్రణాళికల ద్వారా విజయం సాధించడం లక్ష్యంగా ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో సుస్థిర స్థానాన్ని పొందుతారని చెప్పారు. తల్లిదండ్రులు విద్యార్థులకు కావలసినటువంటి వనరులను సమకూర్చి వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ఉండాలని చెప్పారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వినోదంతో పాటు చదువు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల మాటలను అనుసరించాలని, ఉపాధ్యాయులు బోధించినటువంటి విషయాలను సాధన చేసి ఘనవిజయాలను సొంతం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకంగా జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ప్రదర్శించినటువంటి పలు అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..






# మహాత్మాగాంధీ.. పేరును తొలగించి కేంద్ర ప్రభుత్వం..


### జీ రామ్‌జీ పథకం పేరు మార్పుపై..

### హుజురాబాద్ నుండే..

### ఓడితల బ్రేకుల పర్వం షురూ.. పంచాయితీలలో తీర్మాణాలు..

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:;;</u>

దేశంలోని దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంవత్సరానికి 100-125 రోజులు ఉపాది కల్పించేందుకు ఆనాటి ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంగా ఇంతకాలం గ్రామాలలో కొనసాగింది. ప్రారంభదశలో మొదట ఈ పథకంలో కొన్ని రాష్ట్రాలలో తప్పిదాలు జరగడంతో పాలక ప్రభుత్వాలు ఎక్కడ నిధులు దుర్వినియోగం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో అవినీతి అక్రమాలకు తెరపడింది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 10 సంవత్సరాలపాటు అదే పథకాన్ని యధావిదిగా కొనసాగిస్తూ మరో 25 రోజుల పనిదినాన్ని పెంచారు. ఇటీవల భారత ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పు చేస్తూ వికసిత్ భారత్ జీ రామ్‌జీ (వికాసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పేరుగా మార్చడంతో యూపిఏ కూటమిలోని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు ఇతర పార్టీలు ఈ పథకాన్ని చాలా రోజులుగా పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయి. అయినప్పటికి భారత ప్రభుత్వం జీ రామ్‌జీ పేరుతో అన్ని రాష్ట్రాలకు కేంద్రం నుండి అధేశాలు జారీ చేయడంతో తెలంగాణ, కర్ణాటక, రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో జీ రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తున్నాయి. దీనితో కేంద్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ అధేశాలతో మొట్టమొదటి సారిగా రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని భీంపెల్లి గ్రామపంచాయితీలో శనివారం పంచాయితీ పాలకవర్గం గ్రామ సదస్సు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ ఏకంగా జీ రామ్‌జీ పథకం పేరు మార్పుకు పంచాయితీలో తీర్మాణం చేసారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు, డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకటరాంరెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దుద్దిల శ్రీనుబాబు, ధర్మారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్‌లు ముఖ్యఅతిథులుగా హజరైయ్యారు. వీరితో పాటు కమలాపూర్ మండలానికి చెందిన సుమారు వెయ్యి మంది ఉపాది హామీ కూలీలు హజరుకావడం కొసమెరుపు. ఈ సమావేశంలో ఓడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక కుట్ర పూరితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరున ఉన్న ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించడం, దానికి జీ రామ్‌జీ అని పేరు పెట్టడం భారతదేశ ప్రజలను అవమానించినట్లేనని ఓడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. సిద్దాంతాలు లేని కేంద్ర ప్రభుత్వం మతాల పేరిట ప్రజలను రెచ్చగొట్టడం అధికారాన్ని కైవసం చేసుకోవడం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయుల పేర్లను కాలగర్భంలో కలిపివేయడానికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని ప్రణవ్ బాబు ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో జీ రామ్‌జీ పథకాన్ని ఉపాది హామీ కూలీలు దేశ ప్రజలు ముక్కంఠంతో వ్యతిరేకిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం కూలీల మనోభావాలను గౌరవించి మహాత్మాగాంధీ పేరును యాదావిదిగా కొనసాగించాలని ప్రణవ్ బాబు డిమాండ్ చేసారు. ఈ పథకాన్ని ఆరంబించినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ నేతలను, గ్రామీణ పేదలను దృష్టిలో పెట్టుకుని పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. జీ రామ్‌జీ పేరు పెట్టడం బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసిందని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైన భారత ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరును యధావిధిగా కొనసాగించాలని జీ రామ్‌జీ పేరును వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. చేయడమే కాకుండా భీంపెల్లి గ్రామపంచాయితీలో పంచాయితీ పాలకవర్గం తీర్మాణాన్ని చేసి భారత ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అంతకుముందే తీర్మాణ పత్రాన్ని డిసిసి అధ్యక్షులు వెంకటరాంరెడ్డికి పంచాయితీ పాలకవర్గం అందజేసింది. జీ రామ్‌జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా పున:రుద్దరించాలని వేలాది కరపత్రాలను ముద్రించి, పంపిణీ చేసారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయితీలలో జీరామ్‌జీ చట్టం రద్దుకు తీర్మాణం చేయాలని ఆధేశించారు. జీ రామ్‌జీ చట్టం రద్దుకు హుజురాబాద్ నియోజకవర్గం నుండే ఓడితల ప్రణవ్ సారధ్యంలో బ్రేకులు వేయడం షురూవైంది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండలానికి చెందిన సర్పంచులు మిట్టపల్లి రాజేశ్వరి, కుమారస్వామి, రమ నాగరాజు, ఇనుగాల రాజు, కల్యాణి అశోక్, లక్ష్మి బాబురావులతో పాటు పలు గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హజరైయ్యారు.



## అవయవ దానంతో పలువురికి ప్రాణదానం

### -- ఏసిపి వాసంశెట్టి మాధవి

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>

అవయవ దానంతో పలువురికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్ల వాడలో నేత్రదానం చేసిన స్వర్గీయ ముషం జయలక్ష్మి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జన్మ ఎత్తడం సాధారణమని, కానీ ఆ జన్మకు సార్ధకత ఉన్నప్పుడే గొప్పతనం వస్తుందని అన్నారు. ప్రతి మనిషి తన జీవితంలో ఎన్నో పనులు చేస్తారని, కానీ తను మరణించిన తన పేరు గుర్తుండే విధంగా చేసే దానాలలో అవయవ దానాలు గొప్పవని అన్నారు. నేత్రదానం చేసిన జయలక్ష్మి కుటుంబ సభ్యులను ఆమె అభినందించారు. ఆమె చేసిన నేత్రదానం వల్ల ఇద్దరు అంధులకు చూపు లభిస్తుందని అన్నారు. ఆమె నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యుల ఔదార్యం గొప్పదని ప్రశంసించారు. అవయవ దానం కోసం కృషి చేస్తున్న సదాశాయ ఫౌండేషన్ కృషిని మెచ్చుకున్నారు. జగన్ కుటుంబ సభ్యులు సైతం పలువురు అవయవ దానం చేయడం ఇతరులకు స్పూర్తిదాయకమని అన్నారు. తన కుటుంబం సైతం అవయవ దానానికి ముందుకొస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జయలక్ష్మి భర్త జగన్, కుమారుడు కృష్ణ, ఇతర కుటుంబ సభ్యులను సన్మానించారు. కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి, జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, కుటుంబ సభ్యులు భర్త జగన్, కుమారుడు కృష్ణ, కుమార్తెలు స్వప్న, సంధ్య, కోడలు అనిత, ముషం వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



## సిఐ కరుణాకర్ కు ఘన సన్మానం

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

ఇటీవల ప్రతిష్టాత్మకమైన పోలీసు ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ ను శనివారం అంబేద్కర్ సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ప్రజలకు మరింత సేవలందిస్తూ మరిన్ని పతకాలు, ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మాడుగుల ఓదెలు,

తొగరు బిక్షపతి, సంజీవ్, మొలుగూరి ప్రభాకర్, కాయిత రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## రోడ్డు భద్రత పై విద్యార్థుల ర్యాలీ

<u>జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:</u>

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ శనివారం హుజురాబాద్ పట్టణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణానికి చెందిన విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు రోడ్డు భద్రత పై ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పాఠశాలలో రోడ్డు భద్రత పిల్లలకు అవగాహన బోధించాలన్నారు. ప్రతి విద్యార్థికి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ ద్వారా రోడ్డు దాటడం, వేగ నియంత్రణ అవసరం వంటి అంశాలపై వివరించారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. అనంతరం టౌన్ సిఐ టి. కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత్తు రోడ్డు వినియోగదారులు అని, వారిలో ఇప్పుడే భద్రతా అలవాట్లు పెంపొందిస్తే సమాజం సురక్షితంగా మారుతుంది అన్నారు. హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి, అతివేగం ప్రమాదకరం, మద్యం సేవించి వాహనం నడపరాదు అని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు రోడ్డు భద్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేవీ అగ్నివీర్ లో ఎంపికైన సైనికుడికి సన్మానం

<u>హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:</u>

నేవీ అగ్నివీర్ లో ఆర్మీ సోల్జర్ గా ఎంపికైన యువకుడు సుంకరి భాను ప్రకాష్ ను శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సైదాపూర్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన సుంకరి భాను ప్రకాష్ సైన్యంలో చేరి దేశ సేవ చేయాలనే ఉద్దేశంతో నేవీ, అగ్నివీర్ ఎంపిక కోసం



జరిగిన పరీక్షలో ఆర్మీ సోల్జర్ గా ఎంపికయ్యాడు. కాగా అతడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి. మతిన్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, సమ్మయ్య, పంజాల శ్రీధర్, డిష్ రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ ఆట పోటీలు...

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండల కేంద్రంతో పాటు చల్లూరు సెక్టార్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 27 బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించబడుతాయని మండల విద్యాధికారిని ఎస్. శోభారాణి శనివారం తెలిపారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన బాలబాలికలు సిఎం కప్ లో ఆడేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకొన్న వారే ఈ నెల 28 జరిగే ముఖ్యమంత్రి కప్ లో ఆడేందుకు అర్హులని, కబడ్డీ లో ఆడేందుకు ఓపెన్, కాగా మిగతా ఆటల్లో 18 ఏళ్ల లోపు వారే అర్హులని వివరించారు. పోటీలకు మండల అభివృద్ధి అధికారి కన్వీనర్ గా, కో కన్వీనర్ గా నేను వ్యవహరిస్తానని వివరించారు.



# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

బిటి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం మండలంలోని పూసాల లోని ఎంపిపిఎస్, పల్లె దవాఖానా ,భూపతి పూర్ లోని కేజీబీవీ, బీసీ బాలుర గురుకుల పాఠశాల, సుల్తానాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా, గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ భూపతి పూర్ కేజీబీవీ లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహించి ప్రతి ఒక్కరికి 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజీబీవీ కాంపౌండ్ వాల్, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం ద్వారా హాజరు నమోదు చేయాలని, పాఠశాలలో ఎఫ్. ఎల్. ఎన్ అమలు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గర్రెపల్లి లోని ఎస్సీ రెసిడెన్షియల్ కళాశాలలో జరుగుతున్న పర్యావరణ పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే



విధంగా రెగ్యులర్ స్టడీ అవర్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు విస్తరణ పనులు సజావుగా నిర్వహించాలని, విస్తరణ లో భాగంగా ఇండ్లు కోల్పోయిన ప్రజలను తరలించి పాత ఇండ్ల కూల్చివేత పనులు రెండు రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తాహసిల్దార్ బషీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎం.పీ.ఓ. సమ్మిరెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ రవి కిరణ్, ఏఈ గుణ శేఖర్ రెడ్డి, కేజీబీవి స్వప్న , ఏఈపిఆర్ ,బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్ల రక్షణే ధ్యేయం.. హక్కుల సాధనే లక్ష్యం

రామగుండంలో ఎల్ఐసీ ఏజెంట్ల వృత్తి రక్షణ దినోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

భారతీయ జీవిత బీమా సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఏజెంట్ల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడడమే లక్ష్యమని భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య ప్రతినిధులు ఉద్ఘాటించారు. కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు బోయినిపల్లి ప్రభాకర్ రావు పిలుపు మేరకు శనివారం రామగుండం శాఖ పరిధిలో ఖిఏజెంట్ల వృత్తి రక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రామగుండం శాఖ అధ్యక్షులు జనగామ సదయ్య మాట్లాడుతూ.. ఏజెంట్ల వృత్తిపరమైన హోదా, భద్రత, హక్కుల సాధన కోసం గత 60 ఏళ్లుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. 1945లో కోల్‌కతాలో ఎస్.ఎస్. అలీ నేతృత్వంలో ఏజెంట్లు ఐక్యమై హక్కుల పోరాటం ప్రారంభించిన రోజును పురస్కరించుకొని ఏటా జనవరి 24న రక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. ఏజెంట్ల ఆర్థిక



స్థితిగతులు, ఆరోగ్య భద్రతతో పాటు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి సమాఖ్య నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ వేడుకల్లో కోశాధికారి అంబాల బాబు, జోనల్ నాయకులు బూర్ల దామోదర్, వేముల శంకర్, టీఆర్ రఘు, చింతల శ్రీనివాస్, చింతము శ్రీనివాస్, వి. తిరుపతి రెడ్డి, డి. నర్సింగం, పిల్లయ్, ఎండీ జావీద్ ఖాన్ పాల్గొన్నారు. వీరితో పాటు కొల్లూరి మహేష్, కొండపాక శ్రీధర్, రమణా రావు, ఆకుల సంజీవ్, కాశెట్టి శివ, ఇరుగురాల శ్రీనివాస్, గాజుల మొగిలి, శశివంశీ, నామాల సతీష్, పోతుల నగేష్, నిజమోద్దీన్ తదితర ఏజెంట్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన సర్పంచ్‌కు ఆదర్శ సన్మానం

విద్యతోనే గ్రామ వికాసం

విద్యా వ్యవస్థ బలోపేతానికి సర్పంచ్ సహకరించాలి

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఊటుకూరి సరిత

జూలపల్లి,ప్రభాతవార్త:


జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన తొగరు శ్రీనివాస్ ని శనివారం స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఊటుకూరి సరిత, ఉపాధ్యాయ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రిన్సిపల్



మాట్లాడుతూ నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, ముఖ్యంగా విద్యా వ్యవస్థ బలోపేతానికి సర్పంచ్ తన వంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలియజేశారు.

## వార్త రిపోర్టర్ తండ్రికి నివాళులు అర్పించిన మాజీ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు

**ఓదెల,ప్రభాతవార్త:**ఓదెల మండల కేంద్రంలో ఓదెల వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య తండ్రి చెరుకు రాజవీరు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని రాజవీరు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కందుల సదాశివ్, భూపాలపల్లి జిల్లా కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఇంద్ర నగర్ సర్పంచ్ ఆవుదుర్తి రాముకిషన్ కందుల అశోక్ పటేల్ రజక సంఘం అధ్యక్షులు మేడిచల్మల చంద్రయ్య తో పాటు చెరుకు మహేష్ పృద్వి తదితర నాయకులు పాల్గొన్నారు



## కొలువులు కొట్టిన గాయత్రి విద్యార్థులు

**పెద్దపల్లి,ప్రభాతవార్త:** శాతవాహన యూనివర్సిటి కరీంనగర్ వారు శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పెద్దపల్లి జిల్లా ంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు. పి.ఆశ్రిత ప్రసన్న (బీఎస్సీ ఎంఎస్టిడిఎస్) థర్డ్ ఇయర్, కాసర్ల శ్రీజ (బీఎస్సీ ఎంఎస్టిడిఎస్) థర్డ్ ఇయర్, ఎండి తాజ్ బాబా బీకాం(సిఏ) థర్డ్ ఇయర్ హెచ్ వన్ హెచ్ ఆర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో అన్ని రౌండ్లలో తమ ప్రతిభను చాటి ఉద్యోగాలు దక్కించుకున్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు హెచ్ఆర్‌లు నియామక పత్రాలు శనివారం అందజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జె.రవీందర్, అధ్యాపకులు అభినందించారు.



# పెద్దపల్లి వార్త

## ఉచిత మెగా వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి 9వ వార్డు చీకురాయి రోడ్డులో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం జరిగింది. అడిచర్ల స్వతంత్ర కుమార్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. నేత్ర వైద్య సహాయకులు బుద్దార్తి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, టీం లీడర్ హరీష్, క్యాంప్ కో ఆర్డినేటర్ వేముల శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ తదితరులున్నారు.

## సింగరేణి కోల్ కారిడార్ రోడ్డును తక్షణమే నిర్మించాలి

ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి కోల్ కారిడార్ రోడ్డును యాజమాన్యం తక్షణమే నిర్మించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కె.రాజరత్నం డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడారు. గోదావరిఖని నుంచి ఓసిపి 1 సైలో బంకర్ వరకు కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణ అనుమతుల అంశాన్ని ఆర్జీ 2 జిఎం స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో లేవనెత్తి యాజమాన్యాన్ని గుర్తింపు సంఘంగా ఎఐటియుసి ఒప్పించి, టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఓపెనింగ్‌కు వలం ప్రజా ప్రతినిధులు రావడం లేదనే సాకుతో యాజమాన్యం ఇప్పటికీ ఆ రోడ్డును ప్రారంభించకపోవడం సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందనడానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా కోల్ కారిడార్ నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాలకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శులు శ్యాంసన్, గంధం సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆవుల రవి కుమార్, మామిడి మహేందర్, బొట్ల సంపత్, ఫిట్ కార్యదర్శులు సెగ్గం శంకర్, సిహెచ్.మహేందర్, ఎం.మహేందర్, బొంత రాజు, రాజ సాగర్, కుమారస్వామి, తాళ్లపల్లి నారాయణ, నాగుల శ్రీనివాస్, లచ్చయ్య తదితరులున్నారు.

## తహశీల్దార్‌కు వినతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారంపేటలోని స్వశక్తి మహిళా సంఘాల సౌకర్యార్థం వివో మహిళా సంఘాలకు నూతన భవన నిర్మాణం కోసం స్థలాన్ని టాయించాలని సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ విజ్ఞప్తి చేశారు. రామగిరి తహశీల్దార్ పర్నాంది సుమన్‌కు శనివారం ఆయన వినతి అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మేకల సునీత శ్రీశైలం, వార్డు సభ్యులు మైదం వెంకటేష్, నమసని శైలేజ కుమార్, చెవుల సాజన్య వినోద్, గోడిశాల భూలక్ష్మి బొంద్యాలు, గోడిశాల శ్రీనివాస్ తదితరులున్నారు.

# చొప్పదండిని బిజెపికి అప్పగించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ,**
**బి ఆర్ ఎస్ లకు గుణపాఠం చెప్పాలి**
**బిజెపితోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం**
**ప్రజలంతా బిజెపి వైపే చూస్తున్నారు**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిరక్ష ్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీం లలో చేర్చిందని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వా నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ సహాయ సహకారాలతో , కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్ , కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. కరీంనగర్లోని మున్సిపాలిటీలపై, కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్షీ ్మనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చేపూరి సత్యనారాయణ, రాష్ట్ర కిషన్ మూర్చ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ , పట్టణ బిజెపి నాయకులు గుండేటి వెంకటరమణ, రాజన్నల రాజు, సంగ నరేష్, జిట్టా కుమార్, గుండేటి శివ, సంబోజీ సాయి , వడ్లూరి సుధాకర్, సార్ల కనకయ్య, అనుకరి సాయికృష్ణ, గుర్రం సమర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ , తోట కోటేష్, గొల్ల గట్టయ్య మరియు బిజెపి పట్టణ నాయకులు పాల్గొన్నారు మరియు బిజెపి పట్టణ నాయకులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

## రామ్ అనే పేరున్నందుకే వి.బి.జి. రామ్ జీచట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

**బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

రామడుగు ప్రభాతవార్త,



ఉపాధి హామీ పథకంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖివికసిత భారత్ గ్యారెంటీ రామ్ జీ 2025ఖి చట్టాన్ని కేవలం అందులో ఖిరామ్ఖి అనే పేరున్నందుకే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ దివాళాకోరుతనానికి నిదర్శనమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండిపడ్డారు. ఈ మేరకురామడుగు మండల కేంద్రంలో బీజేపీ వికసిత భారత్ మండల కన్వీనర్ సంటి జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కార్యశాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏ మంచి పని చేపట్టినా అడ్డుపడటమే కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందని కృష్ణారెడ్డి విమర్శించారు. రాఫెల్ యుద్ధ విమానాలు, ఆర్టికల్ 370 రద్దు, రామమందిర నిర్మాణం, స్వచ్ఛ భారత్, వందే భారత్ రైళ్లు, నూతన న్యాయ సంహిత, సెంట్రల్ విస్టా నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలను వ్యతిరేకించిన కాంగ్రెస్‌ను దేశ ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు కాడే నర్సింగమ్, కళ్లెం శివ, వెంకట్రావుపల్లి ఉపసర్పంచ్ బద్ధం లక్ష్మారెడ్డి, వికసిత భారత్ మండల కో కన్వీనర్ బండారి శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవల్లి రామ్, లక్ష ్మణ్, అధికార ప్రతినిధి వంచ మనోజ్, సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, శెవెళ్ల అక్షయ్, దయ్యాల వీరమల్లు, పురంశెట్టి మల్లేశం, గోపు అనంత రెడ్డి, కుమ్మరి అనిల్, బీర్ల అనిల్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతను ఏకం చేయడమే లక్ష్యం

చొప్పదండి ప్రభాతవార్త,



గ్రామీణ యువతను ఏకంచేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష ్యంగా ఖిమై భారత్ కరీంనగర్ నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చొప్పదండి ఖి ఆధ్వర్యంలో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమాన్ని 5 రోజులలో 50 ఊరులలో నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎంపీడీఓ ఆఫీస్ లో యువ జన సంగల నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దేనిలో భాగంగా కరీంనగర్ డివైఓ వెంకట రాంబాబు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష ్యం అని తెలిపారు. ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, వారిని ఖిమై భారత్ కరీంనగర్ " ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ చల్లా అనూష్, నవతరం యూత్ అదెక్షులు కల్లెం మనీష్ రెడ్డి, జాగిరి సాయి గణేష్, చల్లా అచ్యుత్, బుర్ర మనోహర్, రాజేందర్, కొత్తూరి రమేష్, కొత్తూరి సాగర్, మెట్పెల్లి సాగర్, సంబోజో సాయి కుమార్, ఆకాశ్, మధు తడితరులు పాల్గొన్నారు



## కొండగట్టు ఆలయానికి ఎలక్ట్రిక్ ఆటో అందించిన అంజన్న భక్తులు

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం కు వచ్చే వృద్ధులు, వికలాంగులు, భక్తుల సౌకర్యార్థం శనివారం వెన్సా ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అధినేతలు పి ,రామ్దేవరావు, లక్ష ్మణరావులు ఆలయానికి ఎలక్ట్రిక్ ఆటోను విరాళంగా అందజేశారు, కొండగట్టు చెక్ పోస్ట్ సెక్యూరిటీ వద్దనుండి దేవాలయం వరకు భక్తులను తీసుకువెళ్లడానికి వీలుగా ఈ వాహనాన్ని సమకూర్చారు, కాగా ఇట్టి వాహనాన్ని ఆలయ అర్చకులు పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం ఈవో శ్రీకాంత్ రావు, ఆలయ అధికారుల సమక్షంలో వాహనాన్ని దేవస్థానం కు అందజేశారు,

## నేటి నుండి రేణుక ఎల్లమ్మ పట్నాలు కళ్యాణ మహోత్సవం

**భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు**

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఈనెల 25 ఆదివారం నుండి ఫిబ్రవరి 3 వరకు ఎల్లమ్మ పట్నాలు, కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించేందుకుగాను గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ సందర్భంగా మల్యాల మండవ వద్దగల ఎల్లమ్మ ఆలయం రంగు రంగుల దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు, 25 న ఆదివారం జోగు తిరగడం కార్యక్రమంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు 28న పోచమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అనంతరం ప్రతి ఇంటికి జోగు కార్యక్రమం జరుగుతుందని మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాగండ్ల సుమన్, రాజు, సంఘం నాయకులు తెలిపారు, అంతేకాకుండా వచ్చే ఫిబ్రవరి 3న ఎల్లమ్మ బోనాల తో పాటు పట్నాలు వేసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నట్లు వారు తెలిపారు,

## మల్యాల హై స్కూల్ ను సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్ (బాలుర) నుశనివారం జగిత్యాల సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కరంజియా నికిషా సందర్శించారు, ఈ సందర్భంగా లీగల్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులతో, సమావేశమయ్యారు, విద్య హక్కు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగవచ్చునని, విద్యా ప్రాముఖ్యతపై ఇష్టపడి పదవ తరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని సూచించారు, అంతేకాకుండా జీవితంలో కీలకమైన 10వ తరగతి విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా , ఉత్తమ ఫలితాలు సాధించి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు, టెన్త్ లో పట్టుదలతో ఫలితాలు సాధిస్తే భవిష్యత్తు ఉంటుందన్నారు, ప్రధానోపాధ్యాయురాలు అనుపమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది, సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులు తమ విష్టా దైవమైన కొండగట్టు అంజన్న స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ, దీంతో మేడారం వెళ్లే భక్తులంతా కొండగట్టు ఆలయానికి తరలిరావడంతో అంజన్న దర్శనానికి రద్దీ పెరిగిపోతుంది, వేల సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి రాగా, ఆల్ యాక్టివ్ లైన్లు నిండిపోయి ఆలయం ఆవరణలో కూడా భక్తులు బారులు తీరారు, మరోవైపు ప్రసాదం కౌంటర్ల వద్దకు కూడా భక్తులు రద్దీ కనిపించింది, శ్రీ స్వామివారి దర్శనం తోపాటు బేతాళ స్వామి వారి ఆలయంలో కూడా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు,

# వేగం కాదు... గమ్యం ముఖ్యం

- ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారులు సామాజిక బాధ్యత
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రహదారి భద్రతపై అశ్రద్ధ వద్దు: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- 2కె వాకథాన్, ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రయాణం చేసేటప్పుడు వేగం కాదు... గమ్యం చేరడం ముఖ్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేములవాడలో అరైవ్ అలైవ్ అలెర్ట్, రన్ ఫర్ రోడ్డు సేఫ్టీ, 2కే వాకథాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బిగితే హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించడంపై విద్యార్థుల డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడంతో జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులు ప్రదర్శన ప్రతీ ఒక్కరిని ఆలోజింపజేసింది. 2కే వాకథాన్‌ను వారు ప్రారంభించారు. వేములవాడలోని చెక్కపల్లి చౌరస్తా నుంచి కోర్టు కాంప్లెక్స్ వద్ద ఉన్న మైదానం వరకు ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం వాహనదారులు సామాజిక బాధ్యత, ప్రమాద రహిత సమాజం





కోసం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్ల సత్యం మాట్లాడుతూ రహదారి భద్రతపై అశ్రద్ధ వహించవద్దన్నారు. వాహనంతో రోడ్డు ఎక్కారంటే నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రయాణాన్ని కొనసాగించినప్పుడే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ రుత్విక్ సాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖక అధికారి లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పలు సంఘాల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు మంజూరు పత్రాలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడలోని పలు సంఘాల కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజలు విజ్ఞులు, చైతన్యవంతులు అని,



జరుగుతున్న పరిణామాలను గమనించి తమ అమ్యూలమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సెలర్లు గెలిచిన, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తేనే వేములవాడ మున్సిపల్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.

# పేదవారి కలలు కాంగ్రెస్ తోనే సాధ్యం

-రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-కనగర్తిలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభము

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

పేదవారి కలలు కేవలం కాంగ్రెస్ తోనే సహకారం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని కనగర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు. ఇప్పటికే నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారు సంతోషంగా తాము పదిలంగా అల్లుకున్న ఇందిరమ్మ ఇల్లు అనీ ఆనందంతో అంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు అనేక



సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, ఆనాడు చేసినట్లుగా నేడూ గృహ ప్రవేశ సమయంలో నూతన వస్త్రాలు పెట్టి, పండుగల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, తహాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో సిగ్న, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టి షార్ట్స్ పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి

**రుద్రంగి ప్రభాత వార్త:**

రుద్రంగి మండలంలో కొనసాగుతున్న క్రికెట్ టౌర్నమెంట్ క్రీడాకారులకు మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య టి షార్ట్స్ పంపిణీ చేశారు. సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి పాల్గొని క్రీడాకారులకు టి షార్ట్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో టి షార్ట్స్ పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య ను అభినందించారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని యువత క్రీడాలవైపు దృష్టి మళ్లించి రుద్రంగి మండలానికి క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. గ్రామంలోని విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని కోరారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహాజమని గుర్తించి క్రీడల్లో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ టి షార్ట్స్ పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్యకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవార్డు మెంబర్లు ద్యావల రవి, పుట్కాపు మహిపాల్, నాయకులు ఎర్రం గంగానర్సయ్య, గడ్డం శ్రీనివాస్, కొమిరె శంకర్, కోడిగంటి శ్యామ్, తర్రె లింగం, సునీల్, వినయ్, అఖిల్, శ్రవణ్, పాల్గొన్నారు..




# వేములవాడ వార్త

# క్రీడల అభివృద్ధికి కృషి చేస్తాం

మాజీ జెడ్పిటిసి నాగం కుమార్

**చందుర్తి ప్రభాతవార్త:**



క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందని చందుర్తి జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో క్రీడాకారులకు ఇదే గ్రామానికి చెందిన న్యాయవాది ఓద్యా రపు వేణు క్రీడా దుస్తులను సమకూర్చగా వీటిని మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ శనివారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా నాగం కుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగా చందుర్తి మండలంలో మినీ క్రీడాస్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు, గ్రామానికి చెందిన వేణు క్రీడాకారులకు క్రీడా దుస్తులు, చిరంజీవి బ్యాట్స్, బాల్స్ వార్డు సభ్యులు సాయి షిల్డ్ ల ను సమకూర్చడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడిగే లావణ్య అనిల్, ఉప సర్పంచ్ రాధారపు స్వామి నాయకులు ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, ఎగోలపు అంజయ్యలు, రాజు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేత గోపు మధును పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, రూరల్ మండలం నాగయపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ ఎస్ మద్దతుతో పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన గోపు మధును బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం పరామర్శించారు. ఇటీవల నాగయ్యపల్లి లో ఒక గొడవలో గోపు మధు జైలుకు వెళ్లి వచ్చిన విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మీ నరసింహారావు, స్వయంగా గోపు మధు ఇంటికి వెళ్లి జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు ఆరా తీశారు. లక్ష్మీనరసింహారావు వెంట సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు కటకం మల్లేశం, తంపుల సుమన్, మాజీ కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, బండారు వేణు, పోత్తూరు రాజు, కోరే ప్రశాంత్, రాజు, సుంకరి వంశీ, ఆయిల్ల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## వేములవాడలో మహాశివరాత్రి జాతరకు విస్తృత ఏర్పాట్లు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలో రాబోయే మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసరాల్లో అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఆయిల్ మార్పు పనులు చేపట్టారు. నిరంతరం విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతోపాటు ఆలయం, పరిసరా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఆ ఏడుగురికి టికెట్ దక్కేనా?

### అధికార పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఏం చేద్దాం

### పార్టీ మారినందుకు రాజకీయ భవిష్యత్తు శూన్యమేనా

మంథని ప్రభాతవార్త:
త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తిరిగి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న మాజీ కౌన్సిలర్స్ ఆ ఏడుగురికి తిరిగి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందా లేదా అని చర్చ మంథనిలో జోరుగా సాగుతుంది. గత మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఆ పార్టీ నుండి బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఏడుగురి లోఒకరికి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి దక్కింది. కాగా ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో వారికి టికెట్ దక్కుతుందా లేదా అని చర్చ పట్టణంలో జోరుగా సాగుతుంది. టిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్లు గా గెలిచిన శ్రీపతి బానయ్య, కొట్టే పద్మ, నక్క నాగేంద్ర, వికె రవి, కుర్ర లింగయ్య, వేముల లక్ష్మి, గుండా విజయ లక్ష్మి ఆయా వార్డుల నుండి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ వారు పార్టీ లోకి మారారు. వారు గెలిచిన వార్డుల నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గత ఐదు సంవత్సరాల నుండి పార్టీ కోసం పనిచేస్తూ కౌన్సిలర్ స్థానాన్ని ఆశిస్తూ ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సీనియార్టీ ప్రకారం కౌన్సిలర్ టికెట్లు ఇవ్వటానికి పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన కౌన్సిలర్లకు టికెట్లు దక్కే అవకాశాలు లేనట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా తాము కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి ఆ పార్టీ



కౌన్సిలర్ ను మున్సిపల్ చైర్మన్ చేసే సమయంలో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో తిరిగి తమకు టికెట్ ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబును కోరగా టికెట్ కోసం తమకు మాట ఇచ్చారని తప్పకుండా తమకు టికెట్ కూడా వస్తుందని వారు ఆశాభావంతో ఉన్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన 7 గురు కౌన్సిలర్లకు టికెట్లు ఇవ్వని పక్షంలో తమ భవిష్యత్తు ఏమిటో తామే నిర్ణయించు కుంటామని వారు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన 7గురు కౌన్సిలర్ల లో కొంతమంది తాము పోటీకి దూరంగా ఉంటామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. మరి కొంతమంది కచ్చితంగా తాము ఈ సారి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తమ వార్డులో తాము పోటీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తుందని భరోసాగా ఉన్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తమకు మున్సిపల్ ఎన్నికల్లో టిక్కెట్టు వస్తుందనే హామీ తోనే పార్టీ మారామని తీరా ఎన్నికల సమయం వచ్చేసరికి తమకు రాదని ప్రచారం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము గెలిచిన టిఆర్ఎస్ పార్టీ లోనే ఉంటే ఈసారి మళ్లీ తమకే టికెట్ దక్కేదని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుంటే తమ రాజకీయ భవిష్యత్తు శూన్యంగా మారే అవకాశం ఉందని పార్టీ మారిన కౌన్సిలర్లు తమలో తాము మదన పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ మారిన ఏడుగురు లో ఎంత మందికి టికెట్ ఇస్తుందో వేచి చూడాలి.

# మంథని వార్త

## పారుపల్లి పిఎంశ్రీ పాఠశాలలో మండల విద్యాధికారి విచారణ

### -ఉపాధ్యాయురాలిని మందలించిన ఎంఇఓ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం పారుపల్లి పిఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఓ విద్యార్థిని ఉపాధ్యాయురాలు దండించింది. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి ఎన్. హరి ప్రసాద్ శనివారం విచారణ చేపట్టారు. సదరు విద్యార్థి, విద్యార్థి తండ్రి రాజ్‌కుమార్, ఉపాధ్యాయురాలు,ప్రధానోపాధ్యాయుడిని విచారించారు. ఉపాధ్యాయురాలిని ఎంఇఓ మందలించి,ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులను దండించకుండా వారికి మంచి క్రమశిక్షణ నేర్పాలని సూచించారు. ఈవిచారణలోసర్పంచ్ చొప్పరి సదానందం ఉన్నారు.

## బాలికల హక్కులపై అవగాహన ఉండాలి

### అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి

మంథని ప్రభాతవార్త;



బాలికలకు తమ హక్కుల పైన పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మంథని జూనియర్ సివిల్ జడ్జి ఏ . సుధారాణి అన్నారు. శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మంథని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల హక్కుల పై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బాలికలు వారి హక్కుల అవగాహన కలిగి వుండాలని,సమాజ పోకడలను పరిశీలిస్తూ జాగ్రత్తగా విద్యాభ్యాసం కొనసాగించాలని,హక్కులతో పాటు బాధ్యతలను మన రాజ్యాంగం కల్పించిందన్నారు. బాలికలు వాటిని వినియోగించు కోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ లింగ వివక్ష, విద్య హక్కు చట్టంతో పాటు పలు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని ఏస్.సుమలత, న్యాయవాదులు శశిభూషణ్ కాచె, యు.సుభాష్, సిరి వెన్నెల,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డు గాంధీనగర్ లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేసారు. 63 లక్షలు నగర అభివృద్ధి నిధుల ద్వారా గాంధీనగర్ లోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు,, సీసీ కల్వర్టు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్, అంతటి పుష్పలత, పల్లా సురేష్, చిలగాని లక్ష్మణ్ , కాసర్ల రాజమౌళి, గైశెట్టి నరసయ్య, కామని వెంకన్న, సముద్రాల విష్ణు, వసీం, సాయి, దేవరకొండ సన్నీ, గోరే మియా, అంతటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల లోఅగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

### -పరామర్శించిన సర్పంచ్ సతీష్

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రంలో శుక్రవారం రాత్రి సమయంలో ఎంబాడీ సతీష్ నివసిస్తున్న ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడం జరిగినది స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ విషయం తెలుసుకొని అగ్నిప్రమాదం జరిగిన ఇంటికి వెళ్ళి బాధితుని పరామర్శించి అగ్నిప్రమాదం జరిగిన తీరు తెలుసుకొని తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి బాధితునికి తగిన న్యాయం చేయవలసిందిగా సమాచారం ఇవ్వగా మండల అధికారులు సానుకూలంగా స్పందించి బాధితునికి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు వీరి వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి వార్డ్ సభ్యులు చింతం తిరుపతి,దూలం సదానందం,అప్పని.తిరుపతి అలాగే గోపతి ప్రవీణ్, ఐలయ్య,చేరాలు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అడిషనల్ డిఆర్డిఓతో సమావేశం

జూలపల్లి,ప్రభాతవార్త:



అడిషనల్ డిఆర్డిఓతో జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు మేట్లకు రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా లేబర్ మొబలైజేషన్,నర్సరీస్,బిలో 30 శాతం వర్క్స్, వ్యక్తిగత పనుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపీవో శేషయ్య సూరి, ఏపీవో సదానందం,టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్,సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గం పోరాడాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:
సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో శ్రామిక వర్గమంతా ఐక్యంగా పోరాడాలని సిఐటియూ రాష్ట్ర నాయకులు రంగు రాజేశం పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని శ్రామిక భవన్ సిఐటియూ కార్యాలయంలో సిఐటియూ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో"వెనిజులాపై అమెరికా దాడి - దాని పరిణామాలు" అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజాస్వామ్య దేశమైన వెనిజులాపై అమెరికా దాడి చేయడాన్ని, అక్కడి ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలను సిఐటియూ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వెనిజులాలోని చమురు నిక్షేపాలను అమెరికాకు తరలించి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం ఈ దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. అమెరికా దుందుడుకుతనం వల్ల ప్రపంచ శాంతి భంగం అవుతోందని విమర్శించారు.భారత ప్రభుత్వం ఈ దుశ్చర్యలను ఖండించాలని, అంతర్జాతీయ వేదికలపై వెనిజులా ప్రజలకు మద్దతుగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ సెమినార్‌కు సిఐటియూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి ఏ. ముత్యంరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



## 5 వేల మొక్కలు పెంచడం లక్ష్యం

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ నర్సరీలో వన మహోత్సవంలో భాగంగా 5వేల మొక్కలు పెంచడమే లక్ష్యంగా పెట్టు కున్నట్లు సర్పంచ్ తాండ్ర యమున తెలిపారు. శనివారం నర్సరీ పనులను సర్పంచ్ తాండ్ర యమున శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందులో 10 రకాల సీడ్స్ గల మొక్కలు పెంచనున్నట్లు, వీటిని గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా పేరుకుపోయిన తుమ్మ చెట్లను, చెత్తా చెదారం జెసిబి సాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాధవేన రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎండి. నజ్మా, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, ఎండి. జాంగిర్ తదితరులున్నారు.

# ప్రగతికి కేరాఫ్ అడ్రస్‌గా పెద్దపల్లి

**జనరంజకమైన ప్రజా పాలనతో కొత్త వెలుగులు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**రూ.22.27 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నవశకానికి నాంది పలుకుతూ ఆధునిక హంగులతో ప్రగతికి రాఫ్ అడ్రస్గా పెద్దపల్లి ముఖ చిత్రం మారుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని 1వ వార్డులో రూ.1.01 కోట్లు, 2వ వార్డులో రూ.88.36 లక్షలు, 3వ వార్డులో రూ.78.80 లక్షలు, 8వ వార్డులో రూ.3.12 కోట్లు, 9వ వార్డులో రూ.2.45 కోట్లు, 11వ వార్డులో రూ.2.94 కోట్లు, 14వ వార్డులో రూ.89.77 లక్షలు, 15వ వార్డులో రూ.03.33 కోట్లు, 16వ వార్డులో రూ.84.21లక్షలు, 31వ వార్డులో రూ.2.96 కోట్లు, 32వ వార్డులో రూ.69.39లక్షలు, 33వ వార్డులో రూ.69.94 లక్షలు, 15, 17 వార్డుల్లో రోడ్ల నిర్మాణం కోసం రూ.1.65 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జనరంజకమైన ప్రజా పాలనతో అటు పల్లెలు, పట్టణాల్లో, ఇటు పేద కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండుతున్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఎలాంటి అభివృద్ధి పనులు అడిగినప్పటికీ కాదనకుండా మంజూరు చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి అభివృద్ధి ధ్యేయంగా మరింత దూకుడుగా అడుగులు



వేస్తున్నామన్నారు. పెద్దపల్లి జిల్లా ంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అని గుర్తు చేశారు. ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధిని, ప్రతి సమస్యను తాను ప్రత్యక్షంగా చూస్తూ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజల కోసం ఒకవైపు అభివృద్ధి, ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్న తమను గుర్తించాలని ఆయన మున్సిపల్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు, పెద్దపల్లి పట్టణ ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తీర్చేందుకు కంటిమీద కునుకు లేకుండా పనిచేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఎరుకల రమేష్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పాలిటెక్నిక్ మోడల్ పేపర్ తరహాలో విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహణ

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులకు పోటీ పరీక్ష తరహాలో టాలెంట్ పరీక్ష నిర్వహించడం జరిగింది. వెల్గొండ గ్రామానికి చెందిపూర్వ విద్యార్థి పిట్టల వెంకటేష్‌తన తండ్రి పిట్టల నర్సయ్య జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాల చదువుకుంటున్న విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు పోటీ పరీక్షల మెళకువలు తెలుసు కొని విద్యలో రాణిస్తారనిగత సంవత్సరం 2025 నుండి 2050 వరకు ప్రతి సంవత్సరం జనవరి నెలలో పాఠశాల విద్యార్థులకుపాలిటెక్నిక్ మోడల్ పేపర్ తరహాలో టాలెంట్ పరీక్ష నిర్వహణ జరుగుతుందని, నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి,రెండవ బహుమతి, మూడవ బహుమతి గణతంత్ర దినోత్సవం రోజు బహుమతి లుఅందజేయడం జరుగుతుందని వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టెడ్ టాగ్ స్పీచ్ పోటీలో మగ్గిడి పాఠశాల విద్యార్థినికి బహుమతి

ధర్మపురి, ప్రభాతవార్త:



అనురాగ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెడ్ టాగ్ స్పీచ్ పోటీలో ధర్మపురి మండలం మగ్గిడి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని చైత్ర కు మొదటి బహుమతి లభించగా, సదరు విద్యార్థినికి రూ.10 వేలు నగదు బహుమతిని అందించారు. చైత్ర ప్రస్తుతం మగ్గిడి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతుంది. విద్యార్థిని చైత్రతోపాటు ఆమె గెలుపుకు కృషి చేసిన అధ్యాపకురాలు శిరీష ను పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్ లు అభినందించారు.

## చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షులుగా కుమారస్వామి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



చేనేత ఐక్యవేదిక గొల్లపల్లి మండల అధ్యక్షులుగా, మండలంలోని రంగధాముని పల్లె గ్రామానికి చెందిన పెద్దూరి కుమారస్వామి ని నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్యవేదిక క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి ఐక్యతకు కృషి చేస్తానన్నారు. నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్, రాష్ట్ర చేనేత ఐక్య వేదిక క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ ,మల్లేశం, జలంధర్ ,తదితరులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర బిజెపి నాయకుడు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసిం తో పాటు తన కుమారుడు తన కుమారుడు సైతం ఇటీవల మరణించగా మృతుడి కుటుంబ సభ్యులను రాష్ట్ర బిజెపి నాయకులు దామెర రాం సుధాకర్ రావు శనివారం పరామర్శించి కొంత ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్ద తో పాటు కుమారుడు మరణించడం చాలా దృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజెపి నాయకులు గాజు భాస్కర్,బెజ్జారపు లవన్, బండారి లక్ష్మణ్, కందాల మూర్తి,తిరుమందాస్ సత్యనారాయణ కలకోట రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీబీ రాజుపల్లిలో వన్యప్రాణుల గణన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026లో భాగంగా మండలంలోని బిబి రాజు పల్లి లో వన్య ప్రాణుల గణన చేపట్టారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అటవీ శాఖ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ నెల 20 నుంచి 25 వరకు వన్యప్రాణుల గణన ప్రారంభమైంది. అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సర్వే నర్సింగాపూర్, మానాల, బీబీరాజ్ పల్లిలో గల అటవీ ప్రాంతం లో వన్యప్రాణుల గణన నిర్వహిస్తున్నారు.కెమెరా ట్రాప్‌లు, జిపిఎస్ ఆధారిత పర్యవేక్షణ, మరియు సాంప్రదాయ క్షేత్ర పద్ధతుల ద్వారా డేటాను సేకరిస్తున్నారు. ఐదు రోజులలో శాఖాహార మాంసాహార జంతువుల పాద ముద్రలు విసర్జనలు యాప్ లో నమోదు చేస్తున్నారు. ఆదివారంతో ఈ సర్వే ముగుస్తుందన్నారు .ఈ సర్వేలో ఎఫ్ఆర్ఓ పద్మారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్, ఎఫ్ బి ఓ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంబ శివ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**చిత్ర పటానికి పాలాభిషేకం**

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు 20 లక్షలు రూపాయలు మంజూరు చేయించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్ర పటానికి శనివారం రోజున స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం చేసిన బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండల కేంద్రంలో ఇతర గ్రామాలలో మంత్రి చెరువతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, కోడిమ్యాల రాజన్న,తాడెపు లింగన్న , దసర్తి పోసన్న, పోనకంటి కైలాసం, బెజ్జారపు రాజు,పెద్దనవేణి రాగన్న నక్క శంకర్, పరుమాల సత్తన్న, సమీద్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని నరసింహుని పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామపంచాయతీ మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ వారి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు డాక్టర్లు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగరాజు, వేణుగోపాల్, అబ్దుల్ వారి ఉస్మాని, మార్కెటింగ్ రఘు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జాతరొచ్చిన... పనుల జాడేది..?


- ఆలయ పనులు పర్యవేక్షణపై అధికారుల శీతకన్ను
- అసౌకర్యాలతో భక్తుల ఇక్కట్లు..
- అసౌకర్యాల ఉసేత్తని అధికారులు,అధికారులు
- జాతర వరకైనా పనులు పూర్తయేనా..?
- అసంపూర్తిగా ఆలయ రంగులు పూర్తిగా చేపించని పెయింటింగులు..
- చెత్తచెదారంతో నిండిన గుట్ట కింద మంచినీటి బావి..
- ఇంకెప్పుడు జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసేది.

బీర్ పూర్ ప్రభాత వార్త.











జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. జాతర ప్రారంభం కావడానికి ఇంకా కొద్ది రోజులే సమయం ఉన్నప్పటికీ ఇప్పటికీ ఆలయ పనులు పూర్తి కాకపోవడం అసంపూర్తిగా పూర్తి చేయడం తో జాతరొచ్చిన పనుల జాడేది అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. జాతర వచ్చినప్పుడే ఆలయంలో అభివృద్ధి పనుల పైన సమీక్షలు సన్నాహక సమావేశాలు , భక్తుల సౌకర్యాల కోసం అధికారులు చేసే హడావిడి తప్ప పనుల జాడ మాత్రం కనిపిస్తలేదు. గత ఏడాది జాతర సమయంలో కూడా కోనేరు ఆలయ పరిసరాలలో రంగులు వేయించారు. కానీ కోనేరు లో స్వామి వారి చిత్రాలు ఇతర చిత్రాలకు రీ పెయింటింగ్ ఈ సంవత్సరం ఇంతవరకు పూర్తి చేపించలేదు. కోనేరులో శ్రీకృష్ణ విగ్రహం దగ్గర చిత్రపటాలకు పెయింటింగ్ వేపిచ్చి చాలా సంవత్సరాలు గడుస్తుందని చిత్రాలను చూస్తే తెలుస్తుంది.ఈసారి కూడా కోనేరు పరిసరాల్లో చిత్రపటాలు పెయింటింగ్ వేపించలేదు. జాతర వరకు అయిన కూడా ఆలయ రంగులతో సరి పెడతారో లేక రీ పెయింటింగ్ పూర్తి చేయిస్తారో చూడాలి. కోనేరులో , కృష్ణుని విగ్రహం దగ్గరలో పెయింటింగ్ రంగులు ఈసారి కైనా చేపిస్తే ఆలయం సుందరంగా ఉంటుంది.

### ■అపరిశుభ్రంగా అందుబాటులో లేని ఆలయ పరిసర టాయిలెట్లు

అలాగే ఆలయ పరిసరాలలో భక్తుల సౌకర్యార్థం 5 టాయిలెట్ గదులను ఏర్పాటు చేసినప్పటికీ అవి అపరిశుభ్ర వాతావరణంలో ఉపయోగించడానికి వీలు లేని విధంగా దుర్గంధంతో అగుపిస్తున్నాయి. శనివారం రోజు అధికారుల సమక్షంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు అధికారులు అంతా కూడా అవే టాయిలెట్లను ఉపయోగించినప్పటికీ వాటి దుస్థితి గురించి చర్చించకపోవడం గమనార్హం.ఆలయ పరిసరాలలో ఒక టాయిలెట్ మినహా మిగతా నాలుగు ఉపయోగంలో లేని పరిస్థితి ఇంకొద్ది రోజులే జాతర ఉన్న అధికారుల నిరక్ష్యంలో వలన భక్తులు అసౌకర్యాలకు గురవుతున్నారు. మరి జాతర సమయం వరకైనా ఆ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉండేలా ఏర్పాటు చేస్తారా లేదా అనేది ప్రశ్నగా ఉంది. జాతర సమయంలో కోనేరు సమీపంలో తీసుకోవలసిన జాగ్రత్తలు భక్తులకు బట్టలు మార్చుకోవడానికి గుడి పరిసరాలు కోనేరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

### ■ఎటువంటి రక్షణ లేకుండా చెత్తాచెదారంతో నిండిన గుట్ట కింద మంచినీళ్ళ బావి

నరసింహ స్వామి గుట్ట కింద గుట్ట పైకి భక్తులకు త్రాగునీరు సరఫరా చేసే మంచినీళ్ల బావి పూర్తిగా చెత్తాచెదారంతో నిండి అపరిశుభ్రంగా కనిపిస్తుంది. అంతేకాకుండా అతి ప్రమాదకరంగా భావి చుట్టూ ఎటువంటి రక్షణ కంచ లేకుండా ఉంది. జాతర సమయంలో లెక్కకు మించి వచ్చే భక్తులు లేదా ఏవైనా చుట్టూ సంచరించే జంతువులు సరైన రక్షణ లేని మంచినీళ్ళ బావి లో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మంచినీళ్ళ బావి పైన ఇనుప జాలి లాంటి రక్షణ కవచం భావి చుట్టూ ఎత్తైన రక్షణ కవచాలు ఏర్పాటు చేస్తే ప్రమాదాన్ని ముందుగా తప్పించిన వారవుతారు. చాలా రోజుల నుండి గుట్ట కింది బావి నుండి నీరు చెత్త చెదారంతో నిండి ఉంది. అదే మురికి నీరుతో స్వామివారి ప్రసాదాలు వంట చేయడం భక్తులు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు.

### ■పూర్తి బల్బుల సెట్టు లెని ఐమాక్స్ లైట్

గుట్ట కింద పరిసరాలలో రాత్రి వేళలో భక్తులు ఇబ్బంది పడకుండా భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్ పైన పూర్తి బల్బులు ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. అందులో నాలుగు బల్బులు మాత్రమే పనిచేస్తున్నట్టు తెలుపుతున్నారు. ఐ మాస్ లైట్ కింద ప్రమాదకరంగా ఆపరేటింగ్ సిస్టం ఉంది. ఐ మాస్ లైట్ చుట్టూ కంచె తాళం వేసి ఉండకపోవడం ఆపరేటింగ్ సిస్టం పూర్తిగా ధ్వంసమైన స్థితిలో ఉండటం చాలా ప్రమాదకరంగా గోచరిస్తుంది. జాతర కు చాలా తక్కువ సమయం ఉన్నందువలన భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని భక్తులు తెలుపుతున్నారు. జాతర సమయంలో లక్షల కొద్ది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ చుట్టూ పరిసరాలలో, గుట్ట కింద పరిసరాలలో భక్తులకు ప్రమాదానికి గురిచేసే స్థలాలను అసౌకర్యానికి గురిచేసే పరిస్థితులను ముందుగా సన్నాహక సమావేశాలలో చర్చించి ఎటువంటి ప్రమాదాలు జరగకముందే ఎటువంటి సమస్యలు రాకముందే వాటి దిద్దుబాటుకు చర్యలు తీసుకొని జాతరకు వచ్చే భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులు నాయకుల పైన ఉంది.

---

# చదువుతూనే ఉన్నత స్థానం

## -జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

విద్యార్థుల భవిష్యత్తుకు తెలంగాణ మ్యాతమెటిక్స్ ఫోరం జగిత్యాల జిల్లా రిసోర్స్ టీమ్ రూపొందించిన మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడు తుందని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము అన్నారు.జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్సెసి 2025-26 పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (టీఎంఎఫ్) జగిత్యాల జిల్లా రిసోర్స్ టీం రూపొందించిన మ్యాతమేటిక్స్ టీచర్స్ సపోర్ట్ గ్రూప్ స్టూడెంట్ మెటీరియల్ ను శనివారం డీ ఈ ఓ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము , ఏ ఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి గారు, డీసీఈబీ కార్యదర్శి మురళీమనోహర చారి, డిసిఈబీ అసిస్టెంట్ సెక్రటరీ హాజరయ్యా రు. ఈ సందర్భంగా డిఈఓ రాము మాట్లాడుతూ టీచర్ సపోర్ట్ గ్రూప్ విద్యార్థులు గణితంలో భయాన్ని తొలగించి ధైర్యంగా పరీక్షలు రాయడానికి ఈ మెటీరియల్ దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ అధ్యయన సామగ్రి ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా, విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా రూపొందించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎం ఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వి. శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి బస రాజగోపాల్ , ఆర్థిక కార్యదర్శి ఎం. లక్ష్మీకాంత్ , వి వి.వెంకటస్వామి , అశోక్ ఎర్రబెల్లి సభ్యులు టి. శ్రీనివాస్, ప్రవీణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఈ మెటీరియల్‌ను సమర్థవంతంగా అమలు చేసి వంద శాతం ఫలితాలు సాధించాలని వక్తలు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లాలో గణిత ఫలితాల మెరుగుదలకు ఒక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



---

# తడి, పొడి.. ఊసేదండి!

- ◆నిరుపయోగంగా కంపోస్ట్ షెడ్లు
- ◆అధికారుల పర్యవేక్షణ కరువు
- ◆సర్పంచులు దృష్టి సారిస్తే మేలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:





పల్లెల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యతను కల్పిస్తూ ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అవసరమైన వనరులు సమకూరుస్తు, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నాయి. అధికారులు ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ జరగాలంటూ ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కొనుగోలు చేశారు. కానీ తడి, పొడి చెత్త వేరువేరుగా తీసుకునేందుకు అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ మాత్రం కరువైంది. ఉపాధిహామీ పథకం నిధులు రూ.2లక్షల నుంచి రూ. 3లక్షల వ్యయంతో కంపోస్ట్ షెడ్లు నిర్మించారు. సేకరించిన తడి వ్యర్థాలతో షెడ్డులో ఎరువు తయారు చేసి మొక్కలకు వినియోగించాలి. మిగిలిన ఎరువు విక్రయించి పంచాయతీ ఆదాయం పెంచే చర్యలు శూన్యమయ్యాయి. ఇదంతా కాగితాల్లోనే కనిపిస్తుందని, క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కావడం లేదనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలుండగా,చాలా గ్రామాల్లో తడి, పొడి, చెత్త వేరుగా సేకరించడం కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి నిప్పు పెడుతున్నారు. మరికొన్ని పల్లెల్లో చెరువు కట్టల పైన, రహదారుల పక్క వేస్తున్నారు. దీంతో వ్యర్థాలు గుట్టలుగా పేరుకు పోతున్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలలో కంపోస్ట్ షెడ్లు ఉన్నా వాటిలో 90 శాతం నిరుపయోగంగా ఉన్నాయి.

### చెత్తపై అవగాహన కరవు

తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వడానికి ప్రతి ఇంటికి రెండు బుట్టలు గతంలో అందజేశారు. అయితే అవగాహన లోపంతో ఇళ్లలో వ్యర్థాలను వాటిలో నిల్వ చేయకుండా అంతా కలిపి ఇస్తున్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు కంపోస్ట్ షెడ్డుకు తరలించడం లేదు. గ్రామాల్లో కొలువదీరిన సర్పంచులు, ఉపసర్పంచులు చెత్త సేకరణపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వార్డుల్లో పర్యటిస్తూ మహిళలను చైతన్యపర్చి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వాటిని కంపోస్ట్ షెడ్లకు తీసుకెళ్లే విధంగా కార్మికులకు సూచనలు చేసే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాలి.

### నిత్యం పర్యవేక్షణ కరువు..

రహదారుల వెంట, పాత వ్యవసాయ బావులలో చెత్తను వేయకుండా నిరుపయోగంగా ఉన్న షెడ్లను వినియోగంలోకి తీసుకొస్తే,పల్లెల్లో పారిశుద్ధం మెరుగుపడటంతో పాటు పంచాయతీకి ఆదాయం సమకూరే అవకాశం ఉంటుంది. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ లోపంపై మండల అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతోనే తడి, పొడి చెత్త వేరుగా తీసుకపోకుండా గ్రామ శివారులో బయట పారబోస్తున్నారు. కొన్ని చోట్ల అయితే చెత్తకు నిప్పంటించడం వల్ల వాయు కాలుష్యం ఏర్పడి, రోగాల బారిన పాడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా మండలాధికారులు తడి,పొడి చెత్త వేరుగా తీసుకునేలా, ప్రజలతోపాటు కిందిస్థాయి సిబ్బందికి పక్కా ఆదేశాలు జారీ చేసి, కంపోస్ట్ షెడ్లకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపుల వద్ద ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలను స్వాగతం పలికిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం  ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని. నియోజకవర్గంలోని చివరి మడి వరకు సాగును అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు గత బిఆర్ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తే అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారని గుర్తు చేశారు రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరి గోస పెట్టరని మార్చి నెల కంటే ముందే నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు చొప్పదండి నియోజకవర్గం నీ వాటర్ హబ్ గా మార్చుతమని స్పష్టం చేశారు నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు ఇప్పటికే 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు సంబంధి త భూ సెకరణ పనులు చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిరుమలరావు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్, దీకొండ బాబా లక్షి  ్ర మధు, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రెండ్ల శ్రీనివాస్, బారరాజూ ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బీర్ల ఆనంద్, తిరుపతి, దుబ్బాసి బుచ్చయ్య, సాగి అజయ్ రావు, బూర్గు గంగన్న, రోమాల రమేష్, రైతులు పాల్గొన్నారు

## గర్భిణీలు సాధారణ ప్రసవాల వైపు దృష్టి సారించాలి

మల్యాల/ ప్రభాతవార్త

ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవాల వైపు దృష్టి సారించాలని ఇందుకు ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సమయానికి వైద్య పరీక్షలు, సరైన పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవడం వల్ల సాధ్యమవుతుందని జగిత్యాల డిప్యూటీ డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారి ఎం,జైపాల్ రెడ్డి అన్నారు, శనివారం మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఏ ఎం సి శిబిరాన్ని పరిశీలించారు, గర్భిణీలు సాధారణ ప్రసవలకు ప్రాధాన్యతఇవ్వాలని, ఈ అంశంపై ఆసుపత్రికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ కి అవగాహన కల్పించాలన్నారు, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య పరమైన విద్యా సూచనల తోపాటు హిమోగ్లోబిన్, బిపి ,బరువు ఇతర పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు, కార్యక్రమంలో మల్యాల వైద్యాధికారి మోనిక తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## భీమారం మండలానికి తక్షణమే ఎమ్మార్సీ ఏర్పాటు చేయాలి

### పాఠశాలలను భీమారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి కేటాయించాలని టీఆర్టీఎఫ్ వినతి

భీమారం, ప్రభాతవార్త :



కొత్తగా ఏర్పాటైన భీమారం మండలానికి ఇప్పటివరకు మండల వనరుల కేంద్రం ఏర్పాటు కాకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిఆర్టిఎఫ్ భీమారం మండల కమిటీ మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. భీమారం మండలం కొత్తగా ఏర్పాటు కావడంతో ప్రభుత్వం మండల విద్యాధికారి  పోస్టును మంజూరు చేసిందని, అయితే అత్యంత కీలకమైన మండల వనరుల కేంద్రం, అందుకు అవసరమైన సిబ్బందిని ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని నేతలు తెలిపారు. ఎంఆర్సి లేకపోవడం వల్ల భీమారం మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి చిన్న పనికీ పాత మండలం మేడిపల్లిలోని వెళ్లాల్సి వస్తోందని, దీంతో సమయం, ధనం వృథా అవడమే కాకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎంఆర్సి లేనందున ఎంఈఓ  ను ఎక్కడ కలవాలి అన్న స్పష్టత లేక ఉపాధ్యాయులు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.  భీమారం మండలానికి తక్షణమే ప్రత్యేక ఎంఆర్సి ఏర్పాటు చేసి, అవసరమైన అర్హత గల సిబ్బందిని నియమించాలని కోరుతున్నామన్నారు. భీమారం మండలంలోని కొన్ని ప్రాథమిక పాఠశాలలు ఇప్పటికీ పాత మండలం మేడిపల్లి పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్లకు అనుసంధానమై ఉండడం వల్ల ఉపాధ్యాయులు ట్రైనింగులు, జీతభత్యాలు, రిపోర్టుల సమర్పణ తదితర అంశాల్లో నిరక్ష్యాన్లికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకొని భీమారం మండలంలోని అన్ని పాఠశాలలను భీమారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి కేటాయించి ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంఈఓ కు విజ్ఞప్తి చేశామన్నారు.

## జంతు శాస్త్ర విభాగంలోని జాతీయ సదస్సు పోస్టర్ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో మార్చి 24 – 25 తెదీలల్లో రెండురోజుల జాతీయ సదస్స ్అడ్వాన్స్ఎ ఇన్ లైఫ్ సైన్సెస : ప్రెసెంట్ అండ్ ఫ్యూచర్ అనే అంశంపై  నిర్వహిస్తునట్టు డైరెక్టర్ ఆచార్య వై.వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రిక ను శుక్రవారం సాయంత్రం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో విడుదల చేశారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ ఆచార్యులు ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఈసంనారాయణ, కన్వీనర్ ఆచార్య జి.షమిత ఉన్నారు.

## కేయూ మహిళల క్రికెట్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



ఈనెల 26వ తేది నుంచి ఫిబ్రవరి 2ల మధ్య చెన్నైలోని అన్నా యూనివర్సిటీ లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ (మహిళా) టీం ను ఎంపిక చేసినట్టు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ ఇంటర్ కాలేజ్ టైక్వాండో జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ తైక్వాండో సెలెక్షన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.  ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ప్రొఫెసర్ వెంకయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కృషితో యూనివర్సిటీకి మెడల్స్ సాధించి గౌరవం తీసుకురావాలని సూచించారు.

## కేయూ మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని శనివారం ఘనంగా ప్రిన్సిపల్ ఆచార్య భిక్షాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రమ్ మాట్లాడుతూ ఈ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ముందుగా ఏర్పాటు చేస్తున్న తరుణంలో అందులో ఒక ముఖ్య పాత్రధారుడనైనందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తూ  పనిలో ఎంతో నిబద్ధతతో వృత్తి నైపుణ్యత చూపుతూ అంకిత భావంతో పని చేస్తున్న  ఏడుగురిని ఉత్తమ ఉద్యోగులుగా, ఉత్తమ అధికారిగా, ఉత్తమ సింగరేనియన్ గా సత్కరించుటకు ఎంపిక చేయడం జరిగిందని ఏరియా డిజిఎం  (పర్సనల్ ) సలగల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏరియాఉత్తమ అధికారిగా జే. వీరభద్రుడు ( ప్రాజెక్ట్ ఇంజినీర్, పికేఓసి,)  ఉత్తమ సింగరేణియన్ గా కునుసోత్ బాబూలాల్( ఈపి ఆపరేటర్, పికేఓసి), స్పెషల్ అవార్డ్  (ఉత్తమ అధికారి) డి రమణారెడ్డి (మేనేజర్ ఆపరేషన్స్)  స్పెషల్ అవార్డ్ (ఉత్తమ ఉద్యోగి)ఆర్. చంద్రశేఖర్ ( జూనియర్ అకౌంటెంట్, ఫైనాన్స్ విభాగం), ఉత్తమ ఉద్యోగులుగా  సంకెల్ల నాగ రాజు ( ఈపి ఆపరేటర్), ఎండి. ఉమర్ (ఫోరెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్), పీకేఓసి)గాలి శ్రీనివాస్ రావు(రెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్)  డిహెచ్ ),గోగుల కృష్ణం రాజు  (అస్పిటెంట్ ఫోరెమెన్( మెకానికల్), కేసియూజి) బండి మురళి మోహన్( కన్వేయర్ ఆపరేటర్), దార జాన్ వెస్లీ  (అసిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్, పర్సనల్ డిపార్ట్మెంట్, జిఎం ఆఫీస్)లు ఎంపికైనట్లు ఈ నెల 26న ఉత్తమ ఉద్యోగులను  మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ ప్రాంగణంలో జరిగే గణతంత్ర దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతులమీదగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందచేసి సత్కరించనున్నట్లు, అలాగే ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారి అవార్డ్ గ్రహీతలను కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో గౌరవ సి అండ్ ఎండ్ డి. కృష్ణ భాస్కర్ చేతుల  మీదుగా బహుమతి ప్రదానం, సన్మానం జరుగుతుందని ఆయన తెలిపారు.

# జూలపల్లి-పెద్దపల్లి మార్గానికి మోక్షమెన్నడు?

**నత్తనడకన పనులు, ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని వైనం**

**గుంతలమయంగా ప్రయాణం, నిత్యం తప్పని ప్రమాదాలు**

**ప్రజా ప్రభుత్వం ఇకనైనా మేల్కొనేనా?**

**తక్షణమే పనులు పూర్తి చేయాలని ప్రజల డిమాండ్**

జూలపల్లి,ప్రభాతవార్త:

ఒక ప్రధాన మార్గం.. నిత్యం వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే రహదారి. కానీ, ఆ రోడ్డుపై అడుగుపెడితే నరకం కనిపిస్తుంది. జూలపల్లి నుండి పెద్దపల్లి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా అడుగు ముందుకు పడకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ అసంపూర్తి పనుల వల్ల ప్రయాణం ప్రాణాంతకంగా మారుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నరకప్రాయంగా ప్రయాణం

గత కొన్నేళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం సాగుతూనే ఉంది తప్ప ముగింపునకు నోచుకోవడం లేదు. రోడ్డుపై వెలిసిన భారీ గుంతలు, తేలిన కంకర రాళ్లతో ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.వాహనాల ధ్వంసం అధ్వాన్నమైన రోడ్డు వల్ల బైకులు, ఆటోలు తరచూ రిపేరుకు వస్తున్నాయని యజమానులు వాపోతున్నారు.

### ఆరోగ్య సమస్యలు

రోడ్డుపై లేస్తున్న విపరీతమైన దుమ్ము వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అత్యవసర సేవలకు ఆటంకం

గర్భిణీలను లేదా బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే అంబులెన్స్‌లు రావడం కూడా గగనంగా మారిందని ప్రజలు చెబుతున్నారు.

### ప్రజా ప్రభుత్వంపైనే ఆశలు

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పాలకులు హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయని వివిధ గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."ఈ రోడ్డు ఎప్పుడు బాగుపడుతుందో తెలియదు. ప్రయాణం చేయాలంటేనే భయమేస్తోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డును పూర్తి చేయాలి అని స్థానిక ప్రయాణికుల డిమాండ్. పెద్దపల్లి జూలపల్లి మధ్య ఉన్న గ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, ప్రభుత్వం త్వరితగతిన ఈ రోడ్డుకు మోక్షం ప్రసాదించాలని అంతా కోరుకుంటున్నారు.


# కొత్తపల్లిలో విద్యుత్ శాఖ పల్లె బాట

పెద్దపల్లి, ప్రభాతవార్త:




విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం పల్లెబాట నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్, ఏఈ కోటేశ్వరరావు, లైన్ మెన్ మొండయ్య, జేఎల్ఎం వెంకటేష్ గ్రామంలోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం తిరిగి మౌలిక వసతులలో ఉన్న లోపాలను గుర్తించారు. గ్రామంలో డ్యామేజ్ అయిన విద్యుత్ పోల్స్, తెగిపోయిన వైర్లు, ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా విన్న అధికారులు, గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రొసిడింగ్ కాపీల అందజేత



**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం నాగపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. గ్రామానికి 4 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా లబ్ధిదారులకు ఈ ప్రొసీడింగ్ పత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ యాసం సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పందుల సోము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజమల్లు, ఈదనూరి విజయ, పోలు రమేష్ తదితరులున్నారు.

# జాతరకు సర్వం సిద్ధం

రామగిరి, ప్రభాతవార్త:



పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించ నున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అధ్యక్షతన, సింగరేణి ఆర్జీ 3 ఏరియా వారి ఆధ్వర్యంలో అన్ని పనులు విజయవంతంగా పూర్తి చేసి సర్వం సిద్ధం చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా, భద్రత వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమర్చినట్లు సర్పంచ్ తెలిపారు. అలాగే వైద్య శిబిరాలు, అత్యవసర సేవల ఏర్పాటు డా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులతో పాటు సింగరేణి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేశారని తెలిపారు. జాతరకు గ్రామ ప్రజలు, భక్తులందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ మీటింగ్

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3, అడ్రియాల ప్రాజెక్ట్!! ఏరియాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రాతినిధ్య సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్‌తో స్ట్రక్చర్ మీటింగ్ జరిగింది. శనివారం జిఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్ఓటు జిఎం బండి సత్య నారాయణలతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా సమస్యలపై అధికారుల దృష్టికి ప్రాతినిధ్య సంఘం నాయకులు తీసుకెళ్లారు. సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో రామారావు, సాయికష్ణ, శ్రీనివాస్ రావు, ఎస్ఓటూజిఎం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఐఇ డిజిఎం బిటి మురళీ కష్ణ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, సిహెచ్‌పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు సునీల్ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

**రామగిరి ఎస్సై దివ్య**

రామగిరి, ప్రభాతవార్త:

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని రామగిరి ఎస్సై దివ్య అన్నారు. శనివారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రామగిరి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చుని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపరాదని, ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, కావున ప్రయాణంలో జాగ్రత్తలు పాటిస్తూ సురక్షి తంగా గమ్యస్థానాలను చేరాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# రాముని గుండాల కొండపై రథసప్తమి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇతిహాస-చారిత్రక నేపథ్యం గల రాముని గుండాల కొండపై స్వయంభువుగా వెలసిన వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 25న రథసప్తమి మహా జాతర వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ ృ నరసింహ సుదర్శన హోమం నిర్వహించనున్నారు. అనంతరం కొండపై ఏర్పాటు చేసిన మాడ వీధుల్లో దేవి భూదేవి సమేతంగా వేంకటేశ్వర స్వామి అమ్మవార్లతో కలిసి సూర్యప్రభ, గరుడ వాహనాలపై పల్లకీ ఊరేగింపు జరుగనుంది. కోలాటాలు, భజనలు, సంకీర్తనల నడుమ భక్తుల సందడితో ఊరేగింపు వైభవంగా సాగనుంది.అనంతరం సుదర్శన చక్ర పెరుమాళ్లకు చక్రస్నానం, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులకు అన్నదానం, ప్రసాదం తదితర సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కమిటీ తెలిపింది.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి విజ్ఞప్తి చేశారు.

# రైతులకు అవగాహన సదస్సు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అలాగే అశోక్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ పొత్కపల్లి లు సంయుక్తంగా రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన అనంతరం నిర్వహించిన సైకిల్ పోటీలో 30 మందికిపైగా రైతులు పాల్గొన్నారు ఇందులో మొదటి బహుమతి వంగల కోమల్ రెడ్డి, ద్వితీయ బహుమతి బంగారి సారయ్య, తృతీయ బహుమతి గడ్డం రాజేందర్ గెలుపొందారు ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజర్ రాహుల్ , జీలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ ,అశోక్ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ ప్రొప్రైటర్ గొట్టె రాజేందర్ ,వార్డు సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రైతులందరికీ గొట్టె రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# తల్లిదండ్రులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా చేయడం పిల్లల బాధ్యత

**గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రాసేనా రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్!! తప్పనిసరిగా ధరించేలా చేయడం పిల్లల బాధ్యతని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రాసేనా రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు, అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గుడ్ మార్నింగ్ స్కూల్‌లో పిల్లలకు రోడ్ భద్రత, ట్రాఫిక్ రూల్స్,మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై, మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల కలుగు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడడదని, అధిక వేగంతో వాహనం నడపడదని, మైనర్స్,వాహనాలు నడపడదు అని చట్టరీత్యా నేరం అని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని కుటుంబ సభ్యులకు తెలపాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చుని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనూష, స్కూల్ డైరెక్టర్ సమ్మ రెడ్డి, టీచర్‌లు రజిత, మమతా, చందు, బ్లూ క్లోట్స్,సిబ్బంది మహేష్, సతీష్ పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం లక్ష్యం

రామగిరి, ప్రభాతవార్త:



రత్నాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు తెలిపారు. శనివారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మొట్టమొదటి గ్రామసభ జరిగింది. స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ గ్రామ అభివద్ధికి తమ వంతు కషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతోపాటు స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులు డా అభివద్ధిలో సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో సమస్యలపై తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్!! సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్, ఏఈఓ గుడికందుల అరవింద్, జీపీఓ వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీ కర్రవుల నవ్య, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఏఎన్ఎం గడ్డం సునీత పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ కారిడార్ రోడ్డును తక్షణమే నిర్మించాలి

ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి కోల్ కారిడార్ రోడ్డును యాజమాన్యం తక్షణమే నిర్మించాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కె.రాజరత్నం డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడారు. గోదావరిఖని నుంచి ఓసిపి 1 సైలో బంకర్ వరకు కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణ అనుమతుల అంశాన్ని ఆర్జీ 2 జిఎం స్థాయి స్ట్రక్చర్ సమావేశంలో లేవనెత్తి యాజమాన్యాన్ని గుర్తింపు సంఘంగా ఎఐటియుసి ఒప్పించి, టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఓపెనింగ్‌కు వలం ప్రజా ప్రతినిధులు రావడం లేదనే సాకుతో యాజమాన్యం ఇప్పటికీ ఆ రోడ్డును ప్రారంభించకపోవడం సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయిందనడానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా కోల్ కారిడార్ నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాలకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శులు శ్యాంసన్, గంధం సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆవుల రవి కుమార్, మామిడి మహేందర్, బొట్ల సంపత్, ఫిట్ కార్యదర్శులు సెగ్గం శంకర్, సిహెచ్.మహేందర్, ఎం.మహేందర్, బొంత రాజు, రాజ సాగర్, కుమారస్వామి, తాళ్లపల్లి నారాయణ, నాగుల శ్రీనివాస్, లచ్చయ్య తదితరులున్నారు.

# కాసు అంటే సుధాకర్ రావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రముఖ విద్యావేత్త,సామాజిక వేత్త,పారిశ్రామిక వేత్త సరస్వతీ శిశు మందిర్, శ్రీవాణి జూనియర్ కళాశాల ఛైర్మెన్ కాసుగంటి సుధాకర్ రావు ప్రథమ మాసికం కార్యక్రమానికి పద్మనాయక కళ్యాణ మండపానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల్లో 'తెలంగాణ జాగృతి' బరిలోకి..

## రామగుండంలో రాజకీయ సమీకరణాలకు కొత్త మలుపు

### ప్రభావం చూపనున్న 'సింహం' గుర్తు

గోదావరిఖని, ప్రభాత వార్త:



రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంటోంది. త్వరలో జరగనున్న పురపాలక సంఘ ఎన్నికల్లో పోటీ చేయాలని 'తెలంగాణ జాగృతి' నిర్ణయం తీసుకోవడం రామగుండం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చలకు తెరలేపింది. ఇప్పటివరకు సాంస్కృతిక, సామాజిక ఉద్యమాలకే పరిమితమైన తెలంగాణ జాగృతి, ఈసారి నేరుగా ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో ఈ నిర్ణయం రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.పార్టీ రిజిస్ట్రేషన్‌లో వేగంతెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారేందుకు ప్రయత్నాలను వేగవంతం చేసింది. పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు ముఖ్య నేతలు ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అయితే సాధారణంగా పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తవడానికి కనీసం మూడు నెలల సమయం పట్టే అవకాశముం డటంతో, రాబోయే పురపాలక ఎన్నికలకు ఆ ప్రక్రియ పూర్తికాకపోవచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడంపై ప్రత్యామ్నాయ మార్గాలను తెలంగాణ జాగృతి అన్వేషిస్తోంది.

### సింహం గుర్తుతో పోటీ నిర్ణయం

రిజిస్ట్రేషన్ ఆలస్యమయ్యే పరిస్థితుల్లో మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్'కు చెందిన 'సింహం' గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు ఏఐఎఫ్‌బీ రాష్ట్ర నాయకత్వంతో ఇప్పటికే చర్చలు పూర్తయినట్లు తెలుస్తోంది. ఉమ్మడి గుర్తుతో బరిలోకి దిగేందుకు ఇరు పార్టీల మధ్య అవగాహన కుదిరినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.'సింహం' గుర్తు ఇప్పటికే రామగుండం ప్రాంతంలో ఓ ప్రత్యేక గుర్తింపును కలిగి ఉండటంతో, ఆ గుర్తుతో పోటీ చేయడం వ్యూహాత్మకంగా లాభిస్తుందనే అంచనాతోనే తెలంగాణ జాగృతి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### గత ఎన్నికల నేపథ్యంరామగుండం

నియోజకవర్గంలో 'సింహం' గుర్తుకు ఉన్న రాజకీయ చరిత్ర ప్రత్యేకమైనది. గతంలో కోరుకంటి చందర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన సందర్భంలోనూ ఈ గుర్తు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ముఖ్యంగా కార్మిక వర్గం, సింగరేణి కార్మికులు, పట్టణ పేదల మధ్య 'సింహం' గుర్తు పోరాటానికి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందనే భావన ఇప్పటికీ ఉంది.అదేవిధంగా గత పురపాలక ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలో 'సింహం' గుర్తుతో పోటీ చేసిన అభ్యర్థులు గణనీయమైన విజయం సాధించారు. మొత్తం 9 కార్పొరేటర్ స్థానాలను గెలుచుకోవడం అప్పట్లో రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఆ ఫలితాలే ఇప్పుడు తెలంగాణ జాగృతికి ధైర్యం ఇచ్చే అంశంగా మారినట్లు తెలుస్తోంది.

### రామగుండంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

ప్రస్తుత పరిస్థితుల్లో రామగుండం రాజకీయాలు తీవ్ర పోటీతో నిండిపోయాయి. అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్షాలు కూడా పురపాలక ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో తెలంగాణ జాగృతి కొత్త శక్తిగా బరిలోకి దిగితే, ఓట్ల విభజనతో పాటు సమీకరణాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రత్యేకంగా మహిళలు, యువత, ఉద్యోగులు, సాంస్కృతిక వర్గాల మధ్య తెలంగాణ జాగృతికి ఉన్న గుర్తింపు ఈ ఎన్నికల్లో ఓట్లుగా మారే అవకాశముందన్నది చర్చనీయాంశంగా మారింది. గతంలో ఉద్యమాల ద్వారా ప్రజలకు చేరువైన జాగృతి, ఇప్పుడు ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య రాజకీయాల్లో తనదైన ముద్ర వేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని నేతలు అంటున్నారు.అభ్యర్థుల ఎంపికపై కసరత్తుతెలంగాణ జాగృతి తరఫున బరిలోకి దిగే అభ్యర్థుల ఎంపికపై ఇప్పటికే అంతర్గతంగా కసరత్తు ప్రారంభమైనట్లు సమాచారం. స్థానికంగా గుర్తింపు ఉన్న వ్యక్తులు, ఉద్యమ నేపథ్యం కలిగిన నాయకులు, మహిళా ప్రతినిధులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వార్డుల వారీగా సామాజిక సమీకరణాలు, గత ఎన్నికల ఫలితాలు, స్థానిక సమస్యలను అధ్యయనం చేసి అభ్యర్థులను ఎంపిక చేయాలనే వ్యూహంతో పార్టీ ముందుకెళ్తోంది.

### ప్రధాన పార్టీల్లో కలవరం

తెలంగాణ జాగృతి ఎన్నికల బరిలోకి దిగే నిర్ణయంతో ప్రధాన పార్టీల్లోనూ కలవరం మొదలైంది. ఇప్పటివరకు రెండు లేదా మూడు పార్టీల మధ్యే ఉండే పోటీ, ఇప్పుడు బహుముఖ పోటీగా మారే అవకాశముందని భావిస్తున్నారు. ముఖ్యంగా రామగుండం కార్పొరేషన్‌లో ప్రతి వార్డులోనూ పోటీ తీవ్రంగా మారనుందని అంచనా.కొన్ని పార్టీల నేతలు ఇప్పటికే తెలంగాణ జాగృతి ప్రభావాన్ని తగ్గించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. మరికొందరు నేతలు మాత్రం జాగృతి ప్రవేశం వల్ల అధికార పార్టీకే ఎక్కువ నష్టం జరుగుతుందని లెక్కలు వేస్తున్నారు.

### భవిష్యత్ రాజకీయాలకు సంకేతమా?

ఈ పురపాలక ఎన్నికలు తెలంగాణ జాగృతికి ఒక పరీక్షగా నిలవనున్నాయి. ఇక్కడ సాధించే ఫలితాలే భవిష్యత్తులో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై ఆ పార్టీ దృష్టిని నిర్ణయించే అవకాశం ఉంది. ఒకవేళ పట్టణాల్లో గణనీయమైన స్థాయిలో విజయం సాధిస్తే, తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తిగా ఎదిగే అవకాశముందని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.మొత్తంగా చూస్తే..రామగుండం రాజకీయ రంగంలో 'తెలంగాణ జాగృతి' ప్రవేశం కొత్త ఉత్సాహాన్ని, ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో విజయం సాధించిన 'సింహం' గుర్తుతో ఈసారి కూడా ప్రజల మద్దతు లభిస్తుందా? ప్రధాన పార్టీలకు ఇది ఎంతవరకు సవాలుగా మారనుంది? అన్న ప్రశ్నలకు సమాధానం మాత్రం రానున్న పురపాలక ఎన్నికల ఫలితాల్లోనే తేలనుంది.

# శ్రీ సత్య సాయి జన్మదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా వారి 100వ జన్మదినోత్సవం వేడుకలలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పవిత్రమైన కార్యక్రమం శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు.అందరినీ ప్రేమించు అందరికీ సేవించు ముఖ్య ఉద్దేశంగా సాగుతున్న కార్యక్రమం అభినందనీయం అని,సత్య సాయి బాబా సూక్తులు బోధనలు యువతకు ఆదర్శం అని అన్నారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .ఆధ్యాత్మికత ,భక్తి భావనతో శాంతి మార్గం అలవడుతుంది అని,మానసిక ప్రశాంతత కలుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేటలో యువతి అదృశ్యం...కేసు నమోదు

చందుర్తి,జనవరి ప్రభాతవార్త

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఓ యువతి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అదృశ్యమైన యువతి శుక్రవారం మధ్యాహ్నం షాపింగ్ కు వెళ్తొస్తానని వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు, దీంతో యువతి కుటుంబీకులు బంధువులే ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు.దీంతో అదే గ్రామానికి చెందిన వేణు అనే వ్యక్తితో వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేసిన యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన కురుమ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల పట్టణ కుర్మ సంఘ నాయకులు సభ్యులు. జగిత్యాల బీరయ్య ఆలయ అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరే గంగమల్లు అధ్యక్షులు పుల్ల మల్లయ్యాకార్యదర్శి మహేష్‌కోశాధికారి పోచమల్లయ్య గట్టు రాజు,మల్లికార్జున్, డిష్ ప్రసాద్ , కురుమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహశీల్దార్ గా రాజేశ్వరరావు

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 24:

అశ్వాపురం మండలతహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా రాజేశ్వరరావు శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారికి తహశీల్దార్ మణిధర్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## అలా బ్రహ్మోత్సవాలలో

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

ఎన్నికల వేడితో అట్టుడుకుతున్న నగరానికి ఆధ్యాత్మిక పవనాలు వెల్లివిరుస్తున్నాయి. కరీంనగర్ టవర్ సర్కిల్ వెంకటేశ్వర స్వామి ఆలయ



బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.అందులో భాగంగా శనివారం మేళతాళాలతో , భక్త జన సందోహం మధ్య, హరి నామ కీర్తనలతో వేద పండితుల సమక్షంలో పాతబజార్ శివాలయం నుండి పుట్ట మన్ను తీసుకువచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.శనివారం సాయంత్రం నిర్వహించిన వెంకటేశ్వర స్వామి శేషవాహన సేవ భక్తుల కీర్తనలు, అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నగర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## మక్ష్ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

తెలంగాణ కట్టు, బొట్టు, సంస్కృతి, సంప్రదాయాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ వ్యాప్తంగా సౌత్ ఇండియా ట్రెడిషనల్



ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నట్టు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ డైరెక్టర్ చెరిపల్లి దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. వయస్సుతో సంబంధం లేకుండా 8 నుండి 55 సంవత్సరాల వరకు స్త్రీ, పురుషులు ఈ ఫ్యాషన్ షోలో పాల్గొనవచ్చని చెప్పారు. ఫిబ్రవరి 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, 8 వ తేదీ కళాభారతి ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు ఫౌండేషన్ డైరెక్టర్ చెరిపల్లి దినేష్ ను 8121250102 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ సంపత్, మానస, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో ప్రక్షాళన

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

డంపుయార్డును పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం లో బాగంగా శనివారం కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డులో గల డంపింగ్ యార్డును సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునాతన బయోమైనింగ్ యంత్రంను



పరిశీలించారు. చెత్త రీ సైక్లింగ్ ప్రక్రియ నేపథ్యంలో నూతన బయోమైనింగ్ యంత్రం ట్రయల్ రన్ ప్రారంభించి, పని తీరును పరిశీలించారు. చెత్త బయోమైనింగ్ లో యంత్రం మూడు విభాగాలుగా రీ సైక్లింగ్ చేస్తున్న విధానం, గంటకు ఎన్ని టన్నుల చొప్పున చెత్తను బయోమైనింగ్ చేస్తుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను వేగవంతంగా బయోమైనింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కమలాపూర్ మండల కేంద్రంలోని కేజీబివి బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బాలికా విద్య ప్రాముఖ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన హైస్కూల్ విభాగం నుండి ముగ్గురికి, ఇంటర్మీడియట్ విభాగం నుండి ముగ్గురికి మొత్తం ఆరుగురు విద్యార్థులకు బహుమతులుగా శంకర్ నారాయణ డిక్షనరీలు, మెమొంటోలు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ అర్చన చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ అర్చన మాట్లాడుతూ బాలికలకు విద్య అనేది ఒక ధైర్యము అని, సమాజంలో గౌరవం పెంచుతుందని, దేశ అభివృద్ధి, సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. మధురమ్మ ట్రస్ట్ వారు వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఉపయోగపడే బహుమతులు అందించడం అభినందనీయమని, ట్రస్ట్ చేస్తున్న సేవలు వెలకట్టలేమని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలో



మంచి ప్రతిభ కనబరిచిన పి. హర్షిత, ఏ. ఐశ్వర్య, బి. అక్షయ, ఎస్. కవిత, వై. హాని, కే. అక్షిత విద్యార్థులను స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇక నుండి వాహన రిజిస్ట్రేషన్స్ అన్ని షోరూం లోనే....

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ అధికారి పి.పురుషోత్తం ఆదేశాల మేరకు శ్రీకాంత్ చారి ఆధ్వర్యంలో జిల్లా రవాణాశాఖ కార్యాలయ ఆవరణ లో కరీంనగర్ లోని వివిధ ద్విచక్ర వాహనాలు, కార్ల డీలర్ల తో సమావేశం జరిగింది. శనివారం నుండి నూతనం గా కొనుగోలు చేసే అన్ని రకాల నాన్ ట్రాన్స్ పోర్ట్ వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను ,ఆర్.టి.ఓ కార్యాలయాలనుండి తొలగించి నేరు గా ఆయా వాహనాల షో రూములకే అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఉత్తర్వుల ను జారీచేసింది. సదరు వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కు సంబంధించిన సాఫ్ట్ వేర్ ను వాహనాల డీలర్ల కు ఇదివరకే అందించిన నేపథ్యంలో నూతన నాన్ ట్రాన్స్ పోర్ట్ వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన విధి విధానాలను,నియమాల ను త్రికరణ శుద్ధి గా పాటిస్తూ వాహనాల రిజిస్ట్రేషన్ ను పూర్తి చేయడానికి అవసరమైన శిక్షణ ను,ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన 20 మంది వివిధ వాహనాల డీలర్ల కు జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీకాంత్ చక్ర వర్తి శిక్షణ నిచ్చారు. కరీం నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పి.పురుషోత్తం గారి ఆదేశాల మేర కు జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీ కాంత్ చక్ర వర్తి సదరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధి ,విధానాల ను , డి.బి.ఏ శ్రీధర్ తోడ్పాటు తో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార సోదాహరణం గా డీలర్ల కు వివరించి చెప్పడం తో పాటు వారి అనుమానాలను అన్నింటినీ నివృత్తి చేయడం జరిగింది.



## విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### కలెక్టర్ పమేలా సత్పతి

### "టెడ్ ఎడ్ టాక్స్"లో ఆకట్టుకున్న ప్రభుత్వ విద్యార్థులు

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:**

"టెడ్ ఎడ్ టాక్స్"లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టతరమైన అంశాలను ఎంచుకొని అనర్గళంగా మాట్లాడారని, వారి ఆత్మవిశ్వాసం, ధైర్యం అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్



టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు. అందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పిహెచ్ఎస్, రుద్రారం నుంచి 10వ తరగతి చదువుతున్న పి.ప్రణయ, కె.జి.బి.వి, కరీంనగర్ నుంచి 10వ తరగతి చదువుతున్న వి.ప్రణతి, జడ్పిహెచ్ఎస్, కొత్తపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న ఉమెరా అంజుమ్, టి.జి.యం.యస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువుతున్న డి. శ్రీజ, జడ్పిహెచ్ఎస్ వెన్నంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న యం.సహజశ్రీ, జడ్పిహెచ్ఎస్ బొమ్మనపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె. సమన్విత, జడ్పిహెచ్ఎస్ నుస్తులాపూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న శారిఖా సనోబర్ కరీం, జడ్పిహెచ్ఎస్ వావిలాల నుంచి 9వ తరగతి చదువుతున్న యస్ జస్వంత్, పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న నిత్యశ్రీ, 8వ తరగతి చదువుతున్ననాగ క్రితికలు టెడ్ టాక్స్ తో అందరినీ ఆకట్టుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రభుత్వ విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి వారిని తీర్చిదిద్దడం జిల్లా యంత్రాంగం ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్న రోజుల్లో ఈ కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని తెలిపారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 22 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ వేదికపై మాట్లాడారని, అమెరికా టెడ్ ప్రధాన కార్యాలయంతో ఆమోదం పొంది ప్రపంచవ్యాప్తంగా వారి టాక్స్ ప్రచురితమయ్యాయని తెలిపారు. పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటివరకు 150 కి పైగా విద్యార్థులు మాట్లాడారని, పారమిత ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు సేవ చేయడానికి అవకాశం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే, విద్య శాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయుడు గోనె సత్యం ముగ్గుల పోటీలు నిర్వహించగా, దీనికి గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ తో పాటు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ రాజవీరు, మాజీ ఉప సర్పంచ్ రమేష్ తో పాటు గ్రామస్థులు తిలకించారు. కాగా విజేతలను ఎంపిక చేయడానికి పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయురాలు డి. తిరుమల జడ్జి గా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు.



# ఈవో వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## కొండగట్టు ఈవో దురుసు ప్రవర్తన పై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



ఈవో వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామనిజగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చకులపై దేవస్థానం ఈఓ (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) దురుసుగా వ్యవహరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ నెల 24న అర్చకులను పరుష పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన తీరును ఖండిస్తూ ధూపదీప నైవేద్య అర్చక సంఘం జగిత్యాల జిల్లా శాఖ శనివారం గట్టి నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కొండగట్టు దేవస్థానం అర్చకులకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. అర్చకుల గౌరవం, సంప్రదాయాలు, దేవాలయ ఆచార వ్యవస్థను కించపరిచే విధంగా అధికారుల ప్రవర్తన ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం నాయకులు నాగరాజు మహేంద్ర చార్య, తిరుక్కోవేల గోపాలస్వామి, శ్రీ పెరంబుదూర్ కిరణ్ స్వామి, అలువాల శ్రీధర్ స్వామి, కూర్మచలం లక్ష్మీనారాయణతో పాటు పలువురు అర్చకులు పాల్గొన్నారు. అర్చకులు మాట్లాడుతూ.. దేవాలయాల్లో సేవ చేసే అర్చకులపై అధికారుల దురుసు ప్రవర్తన సహించేది కాదు. ఇది కేవలం వ్యక్తిగత అవమానం కాదు.. సంప్రదాయ ధర్మ వ్యవస్థపై దాడి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత ఈఓపై కఠిన చర్యలు తీసుకోవాలని, అర్చకుల గౌరవాన్ని కాపాడేలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అర్చక సంఘం డిమాండ్ చేసింది. దేవాలయ పరిపాలనలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు భక్తుల విశ్వాసాన్ని, అర్చకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకుండా సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సంఘ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

జగిత్యాలమ హిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యా శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా లోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో మరియు సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో భవానీనగర్ జగిత్యాలలో , కే జి బి వి రాయికల్, కే జి బి వి కథలాపూర్ల లో శనివారం ఘనగంగా నిర్వహించారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోకూడదు అలా చేయడం చట్ట రిత్యా నేరం ఆరోగ్యకరంగా నష్టం అన్నారు .బాగా చదవక పోతే అది సాకుగా చూపి బాల్య వివాహం చేసే అవకాశం ఉందన్నారు . ఆడ పిల్లలు బాగా చదివినపుడు వారు ఒక మంచి డాక్టర్ లాయర్ లు ఇంజనీర్ లు కలెక్టర్లు పోయిసులు అవతారన్నారు , బాలికలు సామాజిక మాధ్యమాలలో వారి ఫోటో షేర్ చేయడం వలన అది కొంత మంది దుండగుల చేతికి చేరి అది దుష్పలితాలకు దారి తీస్తున్నాయి అన్నారు కాబట్టి అమ్మాయిలు సామాజిక మాధ్యమాలలో వారి ఫోటోలు చేయద్దు అన్నారు . ఈ కార్యక్రమం లో విద్యార్థులు నాటక పాటల నృత్య ప్రదర్శనలు తో ఆకట్టుకున్నారు , బాలికల పై అగైత్యాలు వారి గాజుల పై చిత్ర లేఖన పాటల ద్వారా తెలియజేశారు . బాలికల అభివృద్ధి కొరకు భేటీ బచావో పడావో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు , బాలల రక్షణ అధికారి హరీశ్ , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కొండయ్య , పీ వో. సురేష్ జెండర్ స్పెషలిస్ట్ లు స్వప్న గౌతమి ఇతర అధికారులు పాల్గొన్నారు

# బ్రహ్మంగారి దేవాలయానికి 2.5 లక్షల గ్రానైట్ అందజేసిన జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




పోసానిపేట గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులచే నిర్మించు బ్రహ్మంగారి ఆలయానికి శనివారం జగిత్యాల డి.ఎస్.పి దురిశెట్టి రఘు చందర్ 1500 స్క్వేర్ ఫీట్ల సుమారు 250000 విలువగల గ్రైనేట్ గ్రామస్తుల కోరిక మేరకు అందజేశారు. డీఎస్పీ రఘుచందర్ కు పోసానిపేట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రిజిస్ట్రీపై స్పెషల్ డ్రైవ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాలకు రైతు రిజిస్ట్రీ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ప్రభుత్వ పథకాలు సకాలంలో,పారదర్శకంగా రైతులకు అందించేందుకు రైతు రిజిస్ట్రీ ఎంతో కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 2,46,317 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 1,26,233 మంది రైతుల రిజిస్ట్రీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకా 1,20,084 మంది రైతుల రిజిస్ట్రేషన్లు పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రిజిస్ట్రేషన్ను పూర్తిచేయాలని సూచించారు. పెండింగ్లో ఉన్న రైతుల రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి లను సంప్రదించి రైతు రిజిస్ట్రీ నమోదు పూర్తిచేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# ఉత్తమ ఫలితాలసాధనకు కృషిచేయాలి

## ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ



ఫలితాల సాధనకు కృషి చేయాలని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణ అన్నారు. తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన వార్షిక క్యాలెండర్ ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ప్రతీ కళాశాలలో తప్పనిసరిగా 90 శాతం ఉత్తీర్ణతను సాధించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమం లో సంఘ జిల్లాశాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్, రాష్ట్రనాయకులు సిహెచ్ శ్రీనివాస్ , రాజాగౌడ్, కె. శ్రీనివాస్ , జిల్లా నాయకులు జి.రచన, సిహెచ్. జైపాల్ రెడ్డి, బి. శ్రీహరి, బి. భాస్కర్, కె. సంతోష్ కుమార్, ఏ. మహేష్, నర్సింగం, శ్రీధర్, మహిళా నాయకులు సమీన, సునిత, సంధ్య, శ్రీలత, మాధవి, దేవస్వరూప పాల్గొన్నారు.

# కక్ష సాధింపులో కాంగ్రెస్ పార్టీ దిట్ట

## మాజీ ఎంపీపీ పెంటయ్య

చ్యందుర్తి ప్రభాతవార్త:



కక్ష సాధింపు చర్యలో కాంగ్రెస్ పార్టీ దిట్ట అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, రాజకీయ కక్ష సాధింపులే ధ్యేయంగా పనిచేస్తుందని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సీట్ నోటీసులు ఇవ్వడం, విచారణకు పిలవడం ముమ్మాటికీ ప్రభుత్వ కుట్రలో భాగమేనని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, బావమరిది బాగోతాలను బయట పెడుతున్నందుకే ఈ నోటీసుల పర్వానికి తెరలేపారని ధ్వజమెత్తారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంలో సుజన్ రెడ్డి బయటపడడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతుందని తెలిపారు. ఈ స్కాం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఫోన్ ట్యాంపరింగ్ పేరుతో పాత కథలను మళ్లీ తోడుతున్నారని విమర్శించారు. గతంలో ఫార్ములా ఈ రేస్ విషయంలోనూ ఇలాగే ఏసీబీ నోటీసులతో హడావుడి చేసి ఏమీ నిరూపించలేకపోయారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు స్వస్తి పలకాలన్నారు.

# యం.ఎస్.సి.సి. ల యూనియన్ క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించిన జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి రఘు వరణ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా లో సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న వేగవంతం చేయాలనీ, అన్ని రంగాల్లో జిల్లా ను ప్రథమ స్థానం లో ఉంచాలని జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం.రఘువరణ్ అన్నారు. జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జిల్లా సెర్ప్ యం. ఎస్. సి. సి. యూనియన్ క్యాలెండర్ మరియు డైరీ లను జిల్లా సెర్ప్ ఏ. పి.డి. పి. సునీత తో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా యం. ఎస్. సి. సి. ల యూనియన్ అధ్యక్షురాలు బి. మరియా, ప్రధాన కార్యదర్శి కే. పుష్పలత, కోశాధికారి డి. గంగామణి, ఉపాధ్యక్షురాలు డి.రాజశ్రీ, సహాయ కార్యదర్శి యు.సుజాజిల్లా డిప్నియలు నారాయణ, నాగేశ్వర్ రావు, స్త్రీనిధి ఆర్. యం. రాం నారాయణ, యూనియన్ నాయకురాళ్లు, జిల్లా ఎప్నియ యూనియన్ నాయకులు ఏ. శ్రీనివాస్, వి. గంగాధర్, కే.త్రివేణి, డి. విమోచన, సి. సి.యూనియన్ నాయకులు ఎస్. రత్నాకర్, కే. సత్యం, పి. గంగారాం, రవి ఏ.పద్మ, రమేష్ పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

రాయికల్ ప్రభాతవార్త



రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మరియు అట్టి స్థలంలో ఇండ్లు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతురాయికల్ ప్రెస్ క్లబ్ (జె ఎ సి)సభ్యులు కార్యవర్గం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది . అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదు. అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెల్లదీస్తున్నారని తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించ గలరని మరియు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్ , ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్ యాచామనేని కిరణ్ బాబు సహ కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాజీ అధ్యక్షులు వాసరి రవి, మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సభ్యులు అందె రంజిత్ తీగుల్ల గోపి ,గన్నవరం గంగాధర్ ఒరగంటి భీమ్ రాజ్ అనుపురంలింబద్రి ఎండి ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్ ,గంట్యాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# సనుగుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు మహిళా ఔనత్యం గురించి, స్త్రీ గొప్పతనం గురించి బాలికల కర్తవ్యం గురించి ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ వివరించారు, బాలికల హక్కులు, విద్య ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెంపొందించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని బాలికల సాధికారతే దేశ అభివృద్ధి అనే భావనను ప్రజల్లో నాటేందుకు ఈ రోజు ప్రత్యేకంగా అంకితమైందనిబాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, బాల్యవివాహాలు, లింగ వివక్ష వంటి దుష్ప్రవర్తనలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు, చదువు, ఆరోగ్యం, రక్షణ రంగాల్లో బాలికలకు మద్దతు అందిస్తేనే సమాజం నిజమైన ప్రగతిని సాధించగలదన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, నవ్య,మాదవి విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని తాళ్ళల్లపల్లె అంగన్వాడి కేంద్రంలోశనివారం చిన్నారులకు ఏక రూప దుస్తులు అందించారు. కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మీసాల కనకరాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అందించారు. అనంతరం నూతన సర్పంచ్ తో పాటు, పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు స్వప్న, ఉప సర్పంచ్ కమ లాకర్, వార్డు సభ్యులు, ఆయా, చిన్నారులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, డాక్టర్ బి ఎన్ రావు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అపోలో రిచ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో సుమారు 450 మంది గ్రామ ప్రజలు పాల్గొని షుగర్, బిపి, ఈసిజి, టుడీకో టెస్టులతో పాటు రక్త పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అపోలో రిచ్ హాస్పిటల్స్ వైద్యులను సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, ఉపసర్పంచ్ మొగిలి కరుణాకర్, మాజీ సర్పంచ్ మాట్ల మధు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సతీష్ రెడ్డి, అపోలో హాస్పిటల్ వైద్యులు కృష్ణ చైతన్య, హరీష్ కృష్ణ, సాయి ప్రణయ్, ఆంజనేయులు, గీతా రష్మి, దీప్తి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..

## తంగళ్ళపల్లి లో సీఎం కప్ పోటీలు..పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మోర లక్ష్మీరాజం.



.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ పోటీలను సర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ మోర లక్ష్మీ ్మరాజం, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సవీ ంర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు..

## అన్ని రంగాల్లో రాణించాలి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ఐడీఓసీలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ంచారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఫ్లెక్సీ పై బాలికలను ఉద్దేశించి స్కై ఇస్ ద లిమిట్ అని రాశారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాల్లో వ్యాస రచన, డ్రాయింగ్, స్పీచ్ ఇతర పోటీలు నిర్వహించగా, విద్యార్థులు గీసిన చిత్రాలను పరిశీలించి అభినందించారు. విజేతలకు ఇంచార్జి కలెక్టర్ చేతుల మీదుగా డిక్షనరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బాలికలు బాలుర మధ్యలో ఉన్న జనాభా సంఖ్య అంతరం తగ్గాలని పేర్కొన్నారు. పలువురు మహిళలు ఉన్నత స్థానాల్లో ఉండగా వారి విజయగాథలు వివరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతం నుంచి తన రాజకీయ జీవితం ప్రారంభించి, ఎన్నో ఇబ్బందులను అధిగమించి దేశ రాష్ట్రపతి



స్థాయికి ఎదిగారని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి మేరికోమ్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని బాక్సింగ్ లో విశేష ప్రతిభ చూపి ప్రపంచ క్రీడల్లో పథకాలు సాదించారని గుర్తు చేశారు. ఇరా సింఘాల్!!62!!శాతం వైకల్యం ఉన్నా 2014 యూపీఎస్సీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి, ఐఏఎస్ గా సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నో ఇబ్బందులు, అడ్డంకులు ఉన్నా వారు ఉన్నత స్థానాలకు ఎదిగారని వివరించారు. విద్యార్థినులు సానుకూల దృక్పథంతో మంచి ప్రణాళిక ప్రకారం చదవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని, వివిధ ఉపాధి కల్పించే వృత్తుల్లో, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీఓ రాధాబాయి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ్మరాజం తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ నియంత్రణకు సమన్వయంతో కృషి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్!! సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికా రులను ఆదేశించారు. అటవీ!!శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి తో కలిగే ఇబ్బందులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వివిధ రకాల పోటీలు నిర్వహించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు.!!ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంచార్జి కలెక్టర్ అభినందన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సైన్స్ ఫెయిర్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. హైదరాబాద్ లో ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు సౌత్ ఇండియా లెవెల్ సైన్స్ ఫెయిర్ లో జిల్లా నుంచి పాల్గొన్న ప్రాజెక్టు లలో జడ్పీ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట పాఠశాల విద్యార్థినిలు రేష్మ, సహస్ర, గైడ్ టీచర్ మహేష్ చంద్ర ఆధ్వర్యంలో సౌత్ ఇండియా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. జడ్పీ ఉన్నత పాఠశాల దమ్మన్న పేట విద్యార్థిని నందిని గైడ్ టీచర్ సంపత్ రాష్ట్రస్థాయి లో మొదటి స్థానం, టీచర్ ప్రదర్శన లో చందుర్తి కి చెందిన కాపిల్ల నరేష్ రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం, కర్ణాటక రినోవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ లిమిటెడ్ వారి ప్రత్యేక అవార్డు రాచర్ల బొప్పాపూర్ విద్యార్థి శ్రవణ్ తేజ గైడ్ టీచర్ భాస్కర్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు, గైడ్ టీచర్లు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు. వివిధ ప్రాజెక్టులు రూపొందించి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఇస్రో కు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డిని ఆదేశించారు. ఇక్కడ జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉపన్యాసములో విద్యార్థినిల ప్రతిభ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జిల్లా కేంద్రములో శనివారం జరిగిన బాలికల దినోత్సవం సందర్భంగా మండల విద్యార్థినిలు ఉపన్యాసములోప్రతిభ కనబరిచ్చినట్లు సంక్షేమ అధికారి లక్ష్మి ్మ రాజం తెలిపారు. ఇల్లంతకుంట మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో6వ తరగతి చదువుతున్న వొళ్ళాల స్నేహిత, 9వ తరగతి చదువుతున్న వర్షితలు మహిళా సాధికారత అనే అంశంపై ఉపన్యసించి చూపరులను అబ్బుర పరిచి ప్రథమ స్థానం పొందినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థులకు పై బెల్ట్ పంపిణీ

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జిలను గ్రామ యువకుడు జంగిటి అనిల్ అందజేయగా సర్పంచ్ జంగిటి అంజయ్య విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య, ఉప సర్పంచ్ పుట్ట భాను, వార్డు సభ్యులు ప్రశాంత్, పుట్ట దేవరాజు, వజ్రవ్వ, కుక్కల ఉమ, చెదల సుమన్, బిపేట రేణుక, అనారశి జలంధర్, గ్రామ కార్యదర్శి గోలి వాణి, ప్రధాన ఉపాధ్యాయులు దూస శ్రీనివాస్ , ఉపాధ్యాయులు మల్లేశం, రూప్ సింగ్, గుర్రం దేవదాసు, కళావతి, కవిత సుష్మ తదితరులు పాల్గొన్నారు..